ఎస్ఎస్ ట్యాంకు దుస్థితిని వివరిస్తున్న గౌస్ దేశాయి, నాయకులు

ముంచుకొస్తున్న తాగునీటి ఎద్దడి

- ఎస్ఎస్ ట్యాంకు దుస్థితికి కారకులెవరు..?

- నిర్మాణంలో నాణ్యత లోపమా..? - అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పురవాసుల దాహార్తి తీర్చే బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం వల్ల మూడేళ్లుగా ఎస్ఎస్ ట్యాంకు కట్టకు పగుళ్లు ఏర్పడుతూనే ఉన్నాయి. పైన పూత పూస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఈ చెరువు నుంచి పట్టణంలోని సుమారు 3 లక్షల జనాభాకు తాగునీరు సరఫరా అవుతోంది. ఎస్ఎస్ ట్యాంకు బండ్ 200 మీటర్ల మీద కుంగిపోయి పూర్తిగా శిథిలావస్థకు చేరుకొంది. అలాగే మరో 300 మీటర్ల బండ్ కుంగిపోయేందుకు సిద్ధంగా ఉంది. మూడేళ్ల క్రితం కుంగిపోయిన బండ్‌కు ఇప్పటికే సుమారు రూ.2.40 కోట్లతో గత రెండేళ్ల వరకు మరమ్మతులు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. నిర్మాణ సమయంలో సిసి లైనింగ్‌తో చేశారని, బండల రివిట్‌మెంట్‌తో చేసి ఉంటే సమస్య ఉండేది కాదని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. తుంగభద్ర దిగువ కాలువ నుంచి చెరువులోకి నీటి పంపింగ్ ఇటీవలే ప్రారంభించారు. నిండేందుకు నెలరోజులు పడుతుందని అధికారులు తెలిపారు. ఈ సమయంలోనే చెరువు కట్ట కుంగిపోవడంతో నీటి నిల్వ ఉండే పరిస్థితి కనపడడం లేదని, పురవాసులకు నీటి ఎద్దడి తప్పడం లేదని పేర్కొంటున్నారు.

నీరు లేక ఒట్టిపోయిన బసాపురం ఎస్ఎస్ ట్యాంకు

పార్ట్-1

మరమ్మతులు పైపైనే...

చెరువు కట్టకు పగుళ్లు ఏర్పడడంతో రూ.1.80 కోట్లతో రెండేళ్ల క్రితం రాళ్ల రివిట్‌మెంట్‌తో చేసిన పనులు సైతం ఏడాది కూడా గడవకముందే కుంగిపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. రాళ్లతో చేపట్టిన ఎస్ఎస్ ట్యాంకు రివిట్‌మెంట్ ఏడాది కూడా గడవకముందే కుంగిపోవడం చూస్తుంటే అసలు ఈ ట్యాంకు రివిట్‌మెంట్ ఎలా ఏర్పాటు చేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. బ్రిటీష్ కాలంలో నిర్మించిన రాంజల చెరువు కట్ట ఇంతవరకు ఎక్కడ కుంగిపోలేదు, దిగిపోలేదు. బసాపురం ట్యాంకు మాత్రం కేవలం 20 ఏళ్లలోనే శిథిలావస్థకు చేరడం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య పొంచి ఉంది. ప్రస్తుతం తుంగభద్ర దిగువ కాలువలో నీటి సరఫరా ఉంది. ఆ నీటిని నేరుగా ఫిల్టర్ మిషన్లకు పంపి అక్కడి నుంచి పట్టణంలోని ఒహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు నింపి పట్టణ ప్రజలకు తాగునీరు అందిస్తున్నారు. తుంగభద్ర దిగువ కాలువకు నీటి సరఫరా నిలిచి పోతే సమస్య తీవ్రంగా ఉంటుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బసాపురం ఎస్ఎస్ ట్యాంకులో కేవలం 8 నుంచి 10 రోజులకు సరిపడే నీటిని మాత్రమే నిల్వ చేసుకునేందుకు అవకాశం ఉంది. మరోపక్క తుంగభద్ర డ్యాం ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవకపోవడంతో డ్యాంలోకి ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గిపోయింది. వచ్చే వేసవి నాటికైనా మరమ్మతులు చేయకపోతే, ఎస్ఎస్ ట్యాంకు సమస్యను శాశ్వతంగా పరిష్కరించకపోతే భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

కనికరించని మంత్రి

ఎస్ఎస్ ట్యాంకుకు పగుళ్లు ఏర్పడడంతో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఇంజినీరు నాగభూషణం రెడ్డి అప్రమత్తమై విషయాన్ని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి వివరించారు. ఆయన వారితో వెళ్లి ఎస్ఎస్ ట్యాంకు దుస్థితిని పరిశీలించారు. ట్యాంకు మరమ్మతులకు యుద్ధ ప్రాతిపదికన రూ.10 కోట్లు కేటాయించాలని జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని కోరారు. మంత్రి పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లు సమాచారం.

ట్యాంకు నిర్మాణంలో అవినీతి...

- విచారణ జరిపించాలని - సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణానికి తాగునీరందించే బసాపురం ట్యాంకు నిర్మాణంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ట్యాంకు దుస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పురవాసుల దాహార్తి తీర్చేందుకు 2002-2005 మధ్యలో నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణంలో నాణ్యత లోపించిందని తెలిపారు. ఇప్పటికి మూడుసార్లు కట్ట కుంగిపోయిందని చెప్పారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం, ఎస్ఎస్ ట్యాంకు నిర్మించాలని సిపిఎం, ఇతర రాజకీయ పార్టీలు రెండు దశాబ్దాలుగా పోరాటాలు చేశాయని తెలిపారు. ఫలితంగా 2000 సంవత్సరంలో రూ.36 కోట్లతో ఎస్ఎస్ ట్యాంకును నిర్మించారని చెప్పారు. పట్టణ ప్రజల దాహార్తి పూర్తిస్థాయిలో తీర్చకముందే ట్యాంకు కట్ట 2021లో రెండుసార్లు, ప్రస్తుతం 2023లో దాదాపు 100 మీటర్లు కుంగిపోయిందన్నారు. కట్ట నిర్మాణంలో వాడాల్సిన మట్టి రేషియో పద్ధతిలో సరిగా వాడలేదని తెలిపారు. కట్ట నుంచి చెరువు లోపలి వరకు మట్టి ఎర్రగరుసు వాడి సరిగా రోలింగ్ చేయకపోవడం, దానిపై సిమెంట్ కాంక్రీట్ వేసినట్లు చెప్పారు. వర్షపు నీరు లోపలికి వెళ్లి, కరిగిపోయి సిమెంట్ కాంక్రీట్ కుంగిపోయిందని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డి.లక్ష్మన్న, మండల కార్యదర్శి లింగన్న, పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.గోపాల్, పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు, వీరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-పత్తికొండ

హోసూర్ టు మొలగవల్లి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పంచాయతీ రాజ్ ఎఇ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పత్తికొండ మండలం హోసూరు గ్రామంలోని రూ.7.20 కోట్లతో 4.2 కిలోమీటర్ల తారు రోడ్డు పనులను పంచాయతీరాజ్ ఎఇ వెంకటేశ్వర్లు పరిశీలించారు. రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సకాలంలో అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కాశి పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎఇ వెంకటేశ్వర్లు

దళారులు, ఏజెంట్ల

మోసపూరిత మాటలు నమ్మొద్దు

- ఎస్ఐ అభ్యర్థులకు డిఐజి, ఎస్‌పి సూచన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాయలసీమ రేంజ్ పరిధిలో ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించి దేహదారుడ్య పరీక్షలకు వెళ్తున్న అభ్యర్థులకు ఉద్యోగాలకు ఎంపికయ్యేలా చూస్తామంటూ మభ్య పెట్టే దళారుల మాటలు నమ్మవద్దని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్, జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ గురువారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉంటుందని పేర్కొన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని తెలిపారు. ఎలాంటి అవకవతలు జరగకుండా దేహదారుడ్య పరీక్షలు సాంకేతికత, సిసి కెమెరాల నిఘాలో ఉంటాయన్నారు. పోలీసు నియామక ప్రక్రియ పోలీసు అధికారుల సమక్షంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. దళారుల గురించి తెలిస్తే డయల్ 100కుగాని, దగ్గర్లోని పోలీసుస్టేషన్‌లో గాని సమాచారం అందించాలన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డిఐజి, ఎస్‌పి తెలిపారు.

మాట్లాడుతున్న డిఐజి సెంథిల్ కుమార్

ఓటర్ జాబితా పరిశీలనను సీరియస్‌గా తీసుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ జి.సజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓటర్ జాబితా పరిశీలన ప్రక్రియను సీరియస్‌గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఇఆర్ఒలను ఆదేశించారు. గురువారం జిల్లా , మండల స్థాయి అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే కి వెళ్లకుండా, వారి వద్ద ఉన్న హౌస్ హోల్డ్ మ్యాపింగ్ డేటా ప్రకారమే చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని, అలా జరగకుండా చూసుకోవాలని ఇఆర్ఒ లను ఆదేశించారు. ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో ఇలాంటివి జరుగుతున్నాయని రాజకీయ పార్టీల ప్రతినిధులు తన దృష్టికి తెచ్చారన్నారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్లు, ఇఆర్ఒ లు ఈ అంశంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలలో ఎటువంటి అభద్రత భావం కలగకూడదని, బూత్ లెవెల్ అధికారులు కచ్చితంగా ఇంటింటికి వెళ్లి, లొకేషన్ క్యాప్చర్ చేసుకొని, ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయాలన్నారు. మార్పులు, చేర్పులు ఏమి జరిగినా ప్రజలకు తెలిసే జరుగుతాయనే నమ్మకాన్ని ప్రజలలో కలిగించే బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వే జరుగుతుందనే అంశాన్ని కూడా పబ్లిసిటీ చేయించాలని ,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా అనామిలీస్, క్లైమ్స్, అబ్జెక్షన్స్‌కు సంబంధించిన వివరాలను మినిట్స్ రూపంలో రూపొందించి నిర్దేశించిన ఫార్మాట్ లో సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులకు కచ్చితంగా ఇవ్వాలన్నారు. ఎన్నికల విధులను మొక్కుబడిగా కాకుండా సీరియస్‌గా తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆ మేరకు ఇఆఇ ఆర్ఇ లు, బిఎల్ఒలు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

5,305 మంది లబ్ధిదారులకు రూ.6.75 కోట్ల లబ్ధి

జిల్లాలో వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులకు సంక్షేమ పథకాల లబ్ధి పొందని 5,305 మంది లబ్ధిదారులకు ద్వైవార్షిక 4వ విడత నగదు మంజూరు ద్వారా రూ.6.75 కోట్ల లబ్ధి చేకూరిందని కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని ఎంపీ డాక్టరు సంజీవ్ కుమార్, కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఎమ్మెల్యే జె.సుధాకర్, జిల్లాస్థాయి అధికారులు, లబ్ధిదారుల తిలకించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నుంచి జులై మాసం వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధి పొందడంలో అర్హత ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి మరో అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏటా రెండు సార్లు ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం ద్వారా లబ్ధి అందజేస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాలు ఎటువంటి సాంకేతిక కారణాల వల్ల రాని వారు సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన ఒక నెలలో మళ్లీ దరఖాస్తు చేసుకున్నట్లైతే వాటిని పరిశీలించి, వారికి సదరు పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో వివిధ పథకాలకు సంబంధించిన 5,305 మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయంగా రూ.6.75 కోట్ల నగదు లబ్ధి చేకూరిందన్నారు. కర్నూలు ఎంపి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఎవరైతే అర్హులై ఉండి వారికి అందాల్సిన సంక్షేమ పథకాల లబ్ధి అందలేదో వారిని క్షేత్రస్థాయిలో గుర్తించి వారికి లబ్ధి చేకూరేలా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ యొక్క లక్ష్యమని పేర్కొన్నారు. జగనన్న అమ్మ ఒడి ద్వారా 722 మంది లబ్ధదారులకు రూ.1.08కోట్లు, జగనన్న చేదోడు ద్వారా 1,599 మంది లబ్ధిదారులకు రూ.1.59కోట్లు, వైసిపి ఇబిసి నేస్తం ద్వారా 171 మంది లబ్ధిదారులకు రూ.25.6లక్షలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా 9 మంది లబ్ధిదారులకు రూ.2.16లక్షలు, జగనన్న విద్యా దీవెన ద్వారా 1,149 మంది లబ్ధిదారులకు రూ.1.93కోట్లు, జగనన్న వసతి దీవెన ద్వారా 1,255 మంది లబ్ధిదారులకు రూ.1.24కోట్లు, వ్యవసాయ శాఖకు సంబంధించి 154 మంది లబ్ధిదారులకు రూ.14.2లక్షలు, వైఎస్సార్ ఆసరా ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు 246 మంది లబ్ధిదారులకు రూ.47.5లక్షల లబ్ధి చేకూరినట్టు జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, బిసి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, బిసి కార్పొరేషన్ ఇడి (ఇంఛార్జి) జాకీర్, డిఎల్‌డిఒ బాలకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు

కలెక్టరేట్ వద్ద ప్రదర్శన చేస్తున్న రవీంద్ర విద్యాస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది

రవీంద్ర విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

చంద్రయాన్ 3 విజయవంతం కావడంపై రవీంద్ర విద్యాసంస్థల విద్యార్థులు గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నగరంలోని అబ్బాస్ నగర్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.రంగారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ చంద్రయాన్ 3లో భాగస్వాములైన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య విద్యార్థులతో మాట్లాడుతూఈ విజయం దేశంలోని ప్రతి ఒక్కరి విజయంగా కీర్తిస్తూ దేశ ప్రజలందరూ గొప్ప వేడుకలు చేసుకునే మహోన్నత అపురూప ఘట్టమన్నారు. మన ఇస్రో శాస్త్రవేత్తల కృషి అమోఘమైనదన్నారు.ఛైర్మన్ జివిఎం.మోహన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆవిష్కరణలు మానవాళికి ఉపయోగపడ గలిగితే ఎంతఖర్చుకైనా వెనుకాడకుండా ముందుకు తీసుకు వెళ్లడానికి, గుర్తింపు రావడానికి రవీంద్ర విద్యాసంస్థలు ముందుంటా యన్నారు. అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ మాట్లాడుతూ విద్యార్థులుగా మీరు చిన్నప్పటి నుండే మీలో దాగివున్న సృజనాత్మక అంశాలను కార్యరూపం దాల్చేలాగా కృషిచేయాలన్నారు. వైస్ ఛైర్మన్ జి.వంశీధర్ తో పాటు సమన్వయకర్తలు సుధాకర్, బాలకృష్ణ, హేమలత పాల్గొన్నారు. ర్యాలీ పాఠశాల నుండి ప్రారంభమై కలెక్టరేట్ వరకూ సాగింది.

ఆదర్శవంతంగా 'నగర ప్రగతి'

నగర మేయర్ బివై. రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్
48వ వార్డులో రూ.1.46 కోట్ల పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరంలో చేపట్టిన పలు ప్రగతి పనులు ఇతర నగరాలు ఆదర్శవంతంగా తీసుకుంటున్నాయని నగర మేయర్ బివై.రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం 48వ వార్డులో రూ.1.46 కోట్లతో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు, బిటి.రోడ్డు విస్తరణ పనులకు మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మేయర్ మాట్లాడుతూ నగర నలుమూలల అభివృద్ధి పనులు చేస్తున్నామని, రాజకీయలతీతంగా వార్డులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఒకవైపు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూనే, మరోవైపు మహానగరాలకే పరిమితమైన పలు ఆకర్షణీయమైన పనులు నగరంలో చేపట్టినట్లు తెలిపారు. నగర వాసుల దశాబ్దాల నీటి సమస్యను దాదాపు పరిష్కారం అయిందన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, మేయర్

ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలోనే నగరం ఎన్నడూ లేనంత అభివృద్ధి చెందిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏర్పడిన అనేక సమస్యలకు ప్రస్తుతం మోక్షం లభించిందన్నారు. కార్పొరేటర్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తుంటే ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమ నిధులతో ఆయా సచివాలయాల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మల్లికాబేగం, విక్రమసింహారెడ్డి, షాషావలి, కో ఆప్షన్ మెంబర్ నయీం పాషా, ఎస్ఇ డి.వేణుగోపాల్, ఎంఇ షాకీర్, డిఇ నరేష్, ఎఇ ప్రవీణ్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎం.రాజశేఖర్

అమీర్ హైదర్ ఖాన్ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని 48 వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్‌లో బుధవారం రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌ను సిపిఎం ఓల్డ్ సిటీ నగర్ కార్యదర్శి ఎం. రాజశేఖర్ వినతి పత్రం ఇచ్చారు. పేద ప్రజలు గుడిసెలు వేసుకొని గత 20 సంవత్సరాల నుండి అక్కడే జీవనం సాగిస్తున్నారన్నారు. రోడ్లు , మురుగు కాలువలు, మంచినీటి సౌకర్యం లేవన్నారు. అమృత పథకం కింద మంచి నీళ్లు, పైప్ లైన్లు వేశారని, నీళ్లు సరిగా రావట్లేదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కొందరికి పేర్లు లేకుండా ఇంటి పన్ను వేశారని, చిన్న పాటి వర్షం వచ్చినా కాలనీలో రోడ్లన్నీ బురదమయమై నడవడానికి కూడా సాధ్యం కాని పరిస్థితి ఏర్పడుతున్నదన్నారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించి పట్టాలు ఇప్పించాలని కోరారు.

ఎపి క్రీడా రాజధానిగా కర్నూలు

ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కర్నూలు లో క్రీడా పోటీలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో కర్నూలు రాష్ట్రానికి క్రీడా రాజధానిగా ఎదుగుతుందని ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఈనెల 29న జరగనున్న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కబడ్డి పోటీలను ఆయన ప్రారంభించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి 40 జట్లు ఈ కబడ్డి పోటీల్లో పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని డాక్టర్ శంకర్ శర్మ పోటీలను ప్రారంభించారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో ఏర్పాటు చేసిన కబడ్డి పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి 40 జట్లు పాల్గొనడం అభినందనీయమని చెప్పారు. మిగతా క్రీడలతో పోలిస్తే కబడ్డి మన దేశ సంప్రదాయ క్రీడ అని ,ఎక్కడ పోటీలు జరిగిన మన దేశం ప్రతిభ కనబరచడం ఇందుకు నిదర్శనమని చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఏకాగ్రత, దేహదారుడ్యం పెంపొందుతుందని వివరించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించడానికి వీలుగా ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల నేపథ్యంలో క్రీడాకారులు డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ద్రవపదార్థాలు ఎక్కువ తీసుకోవాలని కోరారు. క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంత పెద్ద స్థాయిలో క్రీడలను నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3 విజయవంతంగా చంద్రునిపై ల్యాండ్ కావడం ద్వారా మన దేశ ప్రతిష్ట ప్రపంచ దేశాల్లో మరింత పెరిగిందన్నారు. క్రీడలలో కూడా మన దేశం ప్రపంచ దేశాల్లో పేరు తెచ్చుకోవాలని కోరారు. క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి, దేశానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఈనెల 29న బహుమతులను అందజేస్తారని వివరించారు. ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకులు కొండే పోగు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

కబడ్డి పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ శంకర్ శర్మ, కోచ్‌లు , క్రీడాకారులు

గుండ్రేవులలో పొలంబడి

ప్రజాశక్తి -సి బెళగల్

మండలంలోని గుండ్రేవులలో ఎఒ మల్లేష్ కుమార్ గురువారం పొలంబడి కార్యక్రమం చేపట్టారు. పొలం గట్లకు కంది విత్తనాలు నాటించి వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఆయా పంటలను సాగు చేయుటలో మొక్కల మధ్య దూరం పాటిస్తే తెగుళ్లు దరిచేరవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ సిద్దు, ఎంపిఇఒ లు వెంకటేశ్వర్లు, సోమేశ్వరి సిబ్బంది,రైతులున్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మించండి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నియోజకవర్గం పరిధిలో 17వార్డు ప్రజలు, మేధావులు, కోసం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఆ వార్డు కార్పొరేటర్, మున్సిపల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ [illegible] పద్మలతారెడ్డి కోరారు. గురువారం ఆమె మున్సిపల్ కార్యాలయంలో కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌ను, మేయర్ బివై. రామయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మలతారెడ్డి మాట్లాడుతూ చాలాకాలంగా వార్డులో కమ్యూనిటీ హాలు లేకపోవడం వల్ల పలువురు స్థానిక ప్రజలు వివిధ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఇతర కార్పొరేటర్లతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం పోర్ట్‌గార్ శ్రీనివాసరావు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ శ్రీనివాసరావు , 17వ వార్డు ఇన్చార్జి వెంకటరామిరెడ్డి, కార్పొరేటర్ విక్రమ్ సింహారెడ్డి పాల్గొన్నారు.

మేయర్‌కు, ఎమ్మెల్యే వినతి ఇస్తున్న పద్మలత

వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్...

- తాగునీటి సమస్య రాకుండా చూడాలని డిమాండ్ చేసిన కౌన్సిల్

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం వాడీవేడిగా సాగింది. రెండు నెలలుగా పట్టణంలోని అనేక ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, సమస్య ఎందుకు వచ్చిందని ఛైర్మన్ బోయ శాంతతో పాటు కౌన్సిలర్లు ఫయాజ్, ఇంతియాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ ఛైర్మన్ శాంత అధ్యక్షతన కౌన్సిల్ హాలులో జరిగింది. పట్టణంలోని 39వ వార్డులో రెండు నెలలుగా తాగునీరు సక్రమంగా రావడం లేదని, పక్కన వార్డుకు వస్తున్నా తన వార్డులో ఎందుకు రావడం లేదని, ఎవరిని అడిగినా సమాధానం చెప్పడం లేదని కౌన్సిలర్ ఫయాజ్ అధికారులను నిలదీశారు. 34వ వార్డు కౌన్సిలర్ ఇంతియాజ్ సైతం తన వార్డులో తాగునీరు సక్రమంగా రావడం లేదని, ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తమను నిలదీస్తున్నారని వాపోయారు. తాగునీటి సరఫరా సిబ్బందిని విచారిస్తే విద్యుత్ కోత వల్ల సమస్య ఉందని చెబుతున్నారని, జనరేటర్లను ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించారు. ప్రతి సమావేశంలోనూ జనరేటర్ల నిర్వహణ, డీజిల్ కొనుగోలుకు రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారని కౌన్సిలర్ ఫయాజ్ విమర్శించారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంకు వద్ద ఉన్న జనరేటర్‌ను మూడేళ్లయినా మరమ్మతులు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఎంఇ నాగభూషణం సమాధానం ఇస్తూ... విద్యుత్ కోత వల్లనే వారం రోజుల పాటు సమస్య వచ్చిందని, ప్రస్తుతం సమస్య లేదని తెలిపారు. కొత్తగా జనరేటర్లను కొనుగోలు చేస్తామని, పాత జనరేటర్ మరమ్మతులు చేస్తే ఎక్కువ ఖర్చవుతుందని, మరమ్మతులు చేయించలేదని కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఛైర్మన్ శాంత మాట్లాడుతూ... తన వార్డులో ఇదే సమస్య ఉందని, పరిష్కరించాలని సూచించారు. పట్టణంలోని పాత ఫ్లైవర్ బ్రిడ్జి సైడ్ వాల్స్ కూలిపోయాయి అలాగే పడ్డాయని, వాటిని తొలగించే అధికారులు లేరని కౌన్సిలర్ నాగరత్నమ్మ తెలిపారు. అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా అభివృద్ధి కనబడడం లేదని, ఇలా రోడ్డుపైనే ఉంటే ఎలా అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పాత బ్రిడ్జి నిర్వహణ ఆర్ అండ్ బి అధికారులు చేస్తున్నారని, ఇక్కడ తమకేమీ చేసే అవకాశం లేదని ఎంఇ తెలిపారు. పాత బ్రిడ్జి సైడ్ వాల్స్ తొలగించి ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి సూచించారు. వెంకన్న బావి వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో పిల్లలు పడి మృతి చెందే అవకాశం ఉందని, వాచ్‌మేన్‌ను ఏర్పాటు చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ శాంతి కోరారు. ఈనెల 23న పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన మెప్మా బజార్‌కు కౌన్సిలర్లను చివరకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిషనర్‌ను కూడా పిలువ లేదని మెప్మా అధికారి సెమినాను కౌన్సిలర్లు, ఛైర్మన్ శాంత, వైస్ ఛైర్మన్ నరసింహులు నిలదీశారు. అలాగే వార్డులో పొదుపు గ్రూపుల సమావేశం జరుగుతున్నా ఆర్‌పిలు పిలవడం లేదని, ఆర్‌పిలు అక్రమాలకు పాల్పడుతున్నారని జ్యోతి గ్రూపు ఆర్‌పిలు రూ.లక్షలు స్వాహా చేశారని సభ్యులు విమర్శించారు. కమిషనర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... మెప్మా బజార్ ప్రారంభానికి చివరి క్షణంలో సమాచారం అందిందని, నిధులు స్వాహా చేసిన గ్రూప్ నుంచి రికవరీ చేస్తామని హామీ ఇచ్చారు. మెప్మా అధికారి సెమినాను పీడీకి సరెండర్ చేయాలని వైస్ ఛైర్మన్ నరసింహులు డిమాండ్ చేశారు. రాంజల నీటిని తాగునీటి కోసం వినియోగంలోకి తీసుకురావాలని, 1వ వార్డులో అనేక ప్రాంతాల్లో రోడ్ల సమస్య ఉందని కౌన్సిలర్ పార్వతి తెలిపారు. రాంజల నీటిని తాగునీటి కోసం వినియోగించరాదని కర్నూలు మెడికల్ కళాశాల నివేదిక ఇచ్చిందని, గతనెలలో కూడా అదే నివేదిక వచ్చిందని నాగభూషణం తెలిపారు.

నీటిని ఖాళీ చేస్తున్నామని, త్వరలోనే ఎల్ఎల్‌సి నీటిని చెరువు నింపి అందిస్తామని చెప్పారు. కౌడల్ పేట ప్రాంతంలో డ్రెయినేజీలు నిర్మించాలని కౌన్సిలర్ కోరారు. ఇంద్రనగర్ ప్రాంతంలో అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారని, ఇంతవరకు పనులు చేపట్టలేదని, ఇప్పటికైనా పనులు చేపట్టాలని కౌన్సిలర్ చల పతి కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ శాంత

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నాలుగేళ్లుగా మున్సిపాలిటీలో పని చేస్తూ మృతి చెందిన 8 మంది కాంట్రాక్టు కార్మికుల కుటుంబంలోని సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు తాలూకా కార్యదర్శులు బి.రాముడు, తిమ్మగురుడు, ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మృతి చెందిన 8 మంది కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల వేతనంలో కోత పెట్టిన పిఎఫ్ కార్మికుని ఖాతాలో జమ చేయాలని, ఈఎస్ఐ ఆస్పత్రిలో కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి హామీ ఇచ్చారు. నాయకులు పి.రాజు, నాగరాజు, ఎల్లప్ప, ఇస్మాయిల్, ప్రతాప్, మునీంద్ర, మీసాల కేశన్న, జయరాజు, వీరేష్, మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు హుస్సేన్‌బీ, ఆగారమ్మ, ఆశాజ్యోతి, ముత్తు లక్ష్మి, మారెమ్మ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : వైసిపి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన సాగిస్తోందని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని నాగలాపురం గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రదీప్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఎల్లప్ప, హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

బకాయిలను సకాలంలో కట్టండి

- రైతులను కోరిన సహకార సంఘం సిఇఒ హరికృష్ణ

ప్రజాశక్తి - చిప్పగిరి

బెల్డోన సహకార సంఘంలో రుణాలు పొందిన ప్రతి రైతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలను సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలని బెల్డోన సహకార సంఘం సిఇఒ హరికృష్ణ రైతులకు సూచించారు. గురువారం చిప్పగిరిలో ఉన్న బెల్డోన సహకార సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2022-23 సంవత్సరానికి గాను దాదాపు రూ.6.50 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. సకాలంలో కట్టని వారికి బ్యాంకు రూల్స్ ప్రకారం నోటీసులు పంపిస్తామని హెచ్చరించారు. బ్యాంకులో రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వం అందించే సున్నా వడ్డీ డబ్బులు వారి ఖాతాలకే జమ అవుతాయన్నారు. బ్యాంకు రుణాలను అశ్రద్ధ చేయకుండా రైతులు సకాలంలో చెల్లించే అలవాటు చేసుకోవాలన్నారు. సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

- ఎడిఎ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- దేవనకొండ

వ్యవసాయ పంటల సాగులో రైతులు సాంకేతిక యాజమాన్య పద్ధతులు పాటించినప్పుడే అధిక దిగుబడులు పొందుతారని డిఆర్‌సి ఎడిఎ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండలంలోని పల్లెదొడ్డి గ్రామ శివారులో వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎఒ సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ వెంకటేశ్వర్లు మాట్లాడారు. మిరప పంటలో తెల్ల దోమ, పచ్చ దోమ, తెగుళ్ల నివారణలో యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. తెల్ల, పచ్చ దోమ నివారణకు 5 మిల్లీలీటర్ల వేప నూనె, 2.5 గ్రాముల ఆసిపేట్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే ఎకరాకు 30 పచ్చ రంగు అట్టలు పెట్టుకోవాలన్నారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణ చర్యలు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఎరువులను తగిన మోతాదులో వినియోగించుకోవాలని తెలిపారు. డిఆర్‌సి వ్యవసాయాధికారి శశిధర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రంగన్న, యోగేంద్ర బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు మానస, ఎంపిటిసి తిమ్మప్ప, వైసిపి నాయకులు చంద్రన్న, రైతులు పాల్గొన్నారు.

ఐకమత్యంతోనే అభివృద్ధి

- బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్

ప్రజాశక్తి - హొళగుంద

కురువలు ఐకమత్యంతోనే రాజకీయంగా, ఆర్థికంగా ఎదగగలరని బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ భర్త కృష్ణమోహన్ తెలిపారు. గురువారం స్థానిక సిద్ధేశ్వర రైస్ మిల్లులో కురువల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కురువల ఐకమత్యం, బలాన్ని నిరూపించాలంటే కురువ మహా గర్జనలు, పాలక జిల్లా స్థాయిలో నిర్వహించుకోవాలని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కురువలను గుర్తించాలంటే బలాన్ని, ఐక్యతను నిరూపించాలని కోరారు. ఆలూరు నియోజకవర్గంలో కురువల ఓట్లు 50 వేల దాకా ఉన్నాయని తెలిపారు. కురువ సంఘం గౌరవాధ్యక్షులు కాశిక ప్రసాద్, నాయకులు శేషప్ప, దర్గన్న, రామ్మోహన్, పెద్దహ్యాట మల్లయ్య పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఉరుకుంద

ప్రజాశక్తి - కౌతాళం

శ్రావణ మాసోత్సవాల సందర్భంగా శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. గురువారం వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పుణ్యక్షేత్రానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. తుంగభద్ర దిగువ కాలువలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారికి ఇష్టమైన నైవేద్యాన్ని వండి మహిళలు పూజలు చేశారు. మరి కొంతమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు దేవాలయ సహాయ కమిషనర్ వాణి, పాలకమండలి అధ్యక్షులు నాగరాజు గౌడ్ స్వామి అన్ని సౌకర్యాలూ కల్పించారు. వారి దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ల ద్వారా భక్తులను తరలించారు. స్వామివారి ప్రసాదంగా భావించే అన్నదాన సత్రంలో భక్తులు బారులుతీరారు. భక్తుల కోసం నిత్యాన్నదానం నిర్వహించారు. కౌతాళం, ఆదోని, కోసిగి, హాల్వి గ్రామాల వైపు నుంచి రహదారుల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ద్విచక్ర వాహనాలు, పెద్ద వాహనాలు పుణ్యక్షేత్రంలో ప్రవేశించకపోవడంతో భక్తులు విశాల మైదానంలో ప్రశాంత వాతావరణాన్ని పొందారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఎరిషావలీ, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఆదోని, సిరుగుప్ప, రాయచూర్ డిపోల నుంచి బస్సులను నడిపించారు.

మానవ మనుగడకు విద్య అవసరం

- ఎస్ఐ డాక్టర్ నాయక్

ప్రజాశక్తి-ఆలూరు

మానవ మనుగడకు విద్య చాలా అవసరమని ఎస్ఐ డాక్టర్ నాయక్ తెలిపారు. గురువారం ఆలూరు మోడల్ స్కూల్‌లో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పోతురాజు అధ్యక్షతన 'విద్యా ప్రాముఖ్యత - విద్యా నిర్లక్ష్యం చేయడం ద్వారా కలిగే నష్టాలు' అనే అంశంపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు సెమినార్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఆలూరు ఎస్ఐ డాక్టర్ నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్ ప్రసాద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వీరేష్ హాజరై మాట్లాడారు. విద్య అంటే బోధన, నిర్దిష్ట నైపుణ్యాల అభ్యాసనల సమీకరణమని, విశాలమైన భావంలో పరిజ్ఞానాన్ని, ధనాత్మక తీర్పును, జ్ఞానాన్ని ఇవ్వడమని తెలిపారు. విద్య ప్రాథమిక ఉద్దేశం మానవునిలో దాగి ఉన్న అంతర జ్ఞానాన్ని వెలికి తీయడమని చెప్పారు. ఓ సమాజం ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే, లేదా అభివృద్ధి చెందాలంటే విద్య అత్యవసరమని తెలిపారు. బలహీనతల నుంచి సమాజాన్ని రక్షించాలంటే కేవలం విద్య మాత్రమే మార్గమని చెప్పారు. మనిషి బతకడానికి వ్యవసాయం, వ్యాపారం, ఉద్యోగం చేస్తాడని, విద్య వల్ల ఈ మూడింటినీ సమర్థవంతంగా నిర్వర్తించవచ్చని తెలిపారు. రైతులకు విద్య తోడైతే వ్యవసాయంలో అద్భుతంగా రాణించవచ్చని చెప్పారు. ధైర్యం, స్వశక్తిపై నమ్మకం ఉన్నవారు, వ్యాపారం చేసుకొనే వారికి విద్య అండగా ఉంటుందని తెలిపారు. ఇక ఉద్యోగం అనేది అతి హీన పరిస్థితుల్లో తినడానికి లోటు లేకుండా చేసుకొనే పనిగా చెప్పవచ్చని అన్నారు. చదువుకు, సంపాదనకు సంబంధం లేదని, సంపాదనకు కావాల్సింది తెలివితేటలని, చదువు లేనివారు సైతం రూ.కోట్లు సంపాదిస్తున్నారని తెఇపారు. పదిమందికి జీతాలిచ్చే ఉన్నత స్థాయికి చేరుకోలేకపోయినా కనీసం నెలజీతం తీసుకొనే అవకాశం విద్య వల్ల దక్కుతుందని విద్యార్థులు కచ్చితంగా గ్రహించాలని సూచించారు. విద్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు దౌర్భాగ్యంగా ఉంటుందని తెలిపారు. మోడల్ స్కూల్ అధ్యాపకులు బాలకృష్ణ, సద్గురు, మంజుల, కల్పన, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల నాయకులు గిరి మూర్తి, ఉలిరాజు, ధనుంజయ పాల్గొన్నారు.

సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరిచిన వైసిపి : మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

సంక్షేమ పథకాల పేరుతో వైసిపి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ.జయ నాగేశ్వరరెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని వెముగోడు గ్రామంలో పల్లెనిద్ర చేపట్టారు. గ్రామంలో టిడిపి వ్యవస్థాపకులు ఎన్‌టి.రామారావు, మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో నవరత్నాల బూచి చూపి రోడ్లు, తాగు, సాగునీరు, విద్యుత్ సమస్యలను విస్మరించిందని విమర్శించారు. గ్రామాల్లో వేళాపాలా లేకుండా విపరీతంగా విద్యుత్ కోతలు కొనసాగుతుంటే నెలనెలా విద్యుత్ బిల్లును మాత్రం ప్రజల నడ్డివిరిచేలా ఈ ప్రభుత్వం వడ్డించిందని తెలిపారు. ఈ ప్రభుత్వ వైఫల్యాలే రాబోయే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెస్తాయని తెలిపారు. టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, బేతాళ బడేసా, తిరుపతయ్య నాయుడు, పూజారి చంద్రశేఖర్, ఫక్రుద్దీన్, మదీనా, రంగస్వామి నాయుడు, వెముగోడు ఖాజా, నరసింహులు, అల్లీపీర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జయ నాగేశ్వరరెడ్డి

తూతూమంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి - కోసిగి

మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో తూతూమంత్రంగా సాగింది. ఎంపిపి పెండేకల్లు ఈరన్న అధ్యక్షతన, తహశీల్దార్ రుద్ర గౌడ్, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. గతంలో పని చేసిన, చేయాల్సిన పనులు అభివృద్ధిపై చర్చించారు. ప్రత్యేకించి తిమ్మప్ప కొండపై చిరుత పులి సంచారం చేస్తుండడంతో డివిజన్ ఫారెస్ట్ అధికారి తేజస్వితో కలిసి అధికారులు, నాయకులు, గ్రామస్తులు చిరుతను బంధించాలని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా అధికారులతో మాట్లాడినట్లు ఆమె బదులిచ్చారు. ప్రతి గ్రామంలోనూ పారిశుధ్యం, ఉపాధ్యాయుల కొరత, రోడ్లు తదితర సమస్యలపై సర్పంచులు గళమెత్తారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి నిధులు వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంఇఒ నగేషప్ప పాల్గొన్నారు.

ప్రతినిధులకు బదులు కుటుంబ సభ్యులు

సమావేశానికి ప్రజాప్రతినిధులకు బదులుగా వారి భర్తలు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నచోట వారి భర్తలు, కుటుంబ సభ్యుల పెత్తనం కొనసాగుతుందనే విమర్శలు లేకపోలేదు. కొని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆజమాయిషీ చలాయిస్తున్నారు. మహిళా సర్పంచులకు బదులు వారి భర్తలు, కుటుంబ సభ్యులు సమావేశానికి రావడం ఆశ్చర్యానికి గురిచేసింది. అధికారులు సైతం ఏమీ పట్టనట్టు వ్యవహరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ఈరన్న

జయహో ఇస్రో..!

- ప్రతిభ హైస్కూల్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ..!

ప్రజాశక్తి - కౌతాళం

చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో గురువారం కౌతాళంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచంలోనే భారత శాస్త్రవేత్తలు అత్యుత్తమ ఫలితాలను సాధించారని, భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రయోగాలు మరిన్ని విజయవంతం కావాలని పాఠశాల కరస్పాండెంట్ దూద్ బాష ఆకాంక్షించారు. స్థానిక హైస్కూల్ నుంచి జాతీయ జెండాతో జయహో ఇస్రో..! అంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు నినాదాలు చేసుకుంటూ పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ మీదుగా విజయోత్సవ ర్యాలీ కొనసాగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, సొసైటీ కార్యదర్శి మైనుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **హాలహర్వి** బస్టాండ్ ఆవరణంలో ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎంపిపి నెట్టికంటమ్మ, ఎంపిడిఒ ఆంథోని, ఎస్ఐ నాగేంద్ర, ఎఒ శివశంకర్, వైస్ ఎంపిపి నాగేష్ పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయులు హంపయ్య ఆధ్వర్యంలో రాఘవేంద్ర సర్కిల్ మీదుగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, 'జయహో భారత్, జయహో ఇస్రో' అంటూ నినాదాలు చేశారు. **ఆస్పరి**లోని నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి, డైరెక్టర్ దీప్తి తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని చూపుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు అంజినమ్మ, పద్మావతి, రేష్మ, సతీష్ కుమార్, పిఇటి సంజన్న పాల్గొన్నారు.

హాలహర్విలో కేక్ కట్ చేస్తున్న అధికారులు, నాయకులు

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE ADONI
I.A. 515 / 2022 IN O.S No. 16 / 2016

Between :
Butta Krishna Murthy. …Plaintiff/Petitioner
And
Golla Chinna Venkatappa and others. …Defendants/Respondents.

NOTICE

To:
1) Golla Lakshmi
W/o Late Golla Nalla Reddy. (R-5)
2) Golla Madhusudhan
S/O Late Golla Nalla Reddy, Minor (R-6)
3) Golla Amrutha
D/O Late Golla Nalla Reddy, Minor, (R-7)
All are resident of ward No.3, Nagarur Village, Aspari Mandal, Kurnool District.

Whereas the above named petitioner has filed the above application in the suit against you no.1 to 3. The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you no.1 to 3 by way of paper publication. Therefore you No. 1 to 3 are hereby directed to appear before this Hon'ble Court on 04/09/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh
BE, LL.B
Advocate for Plaintiff/Petitioner, Adoni.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE ADONI
I.A. 569 / 2022 IN O.S No. 16 / 2016

Between :
Butta Krishna Murthy. …Plaintiff/Petitioner
And
Golla Chinna Venkatappa and others. …Defendants/Respondents.

NOTICE

To:
1) Golla Lakshmi W/o Late Golla Nalla Reddy. (R-5)
2) Golla Madhusudhan S/O Late Golla Nalla Reddy, Minor (R-6)
3) Golla Amrutha D/O Late Golla Nalla Reddy, Minor, (R-7)
All are resident of ward No.3, Nagarur Village, Aspari Mandal, Kurnool District.

Whereas the above named petitioner has filed the above application in the suit against you no.1 to 3.The Hon'ble Court was pleased to permit the petitioner to serve the summons to you no.1 to 3 by way of paper publication. Therefore you No. 1 to 3 are hereby directed to appear before this Hon'ble Court on 04/09/2023 at 10:30 AM either in person or through your Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence.

L.K. Jeevan Singh
BE, LL.B
Advocate for Plaintiff/Petitioner, Adoni.

మహారాజ శ్రీ కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.857/2022

పి.వి.నారాయణరెడ్డి వగైరా. ...వాదులు
- ఎదురి -
పి.జగదీశ్వరమ్మ వగైరా. ...ప్రతివాదులు

3వ ప్రతివాదికి దావా సమన్సు

పి.చంద్రకళ తండ్రి లేటు పి.నరసప్ప,
ఇంటి.నెం.46-33బి, శాంతరోడ్డు,
హుసేనాపురం గ్రామం, ఓర్వకల్ మండలం,
కర్నూలు జిల్లా,

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులు దావా షెడ్యూలు ఆస్తిలో 1వ ఐటంలో య.1-56 సెంట్లు భాగపరిష్కారం ప్రకారం రావలెనని 2. దావా షెడ్యూలు అస్తిలోని 2వ అయిటంలో 1/3వ భాగం రావలెనని సదరు ఆస్తికి మీన్ ప్రాఫిట్స్ ఇప్పించమని (3) దస్తావేజు నెంబరు 976/2019 య.1-56 సెంట్లపైన జరిపిన దస్తావేజు వాదులకు వర్తించదని (4) కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినారు. ఇందులో 3వ ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 30-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:
1 ఐటంలో కర్నూలు జిల్లా ఓర్వకల్ సబ్.డి.లో చేరిన నన్నూరు గ్రామంలోని ఆస్తి వివరం సర్వే నెం.610 య.4-62 సెంట్లు.
2వ ఐటంలో నన్నూరు గ్రామంలోని ఇంటి.స్థలం మొత్తం విస్తీర్ణం:133.1 చ.గజాలు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఆళ్లగడ్డ చంద్రశేఖర్‌రావు,
ఆళ్లగడ్డ నాగవిజయ,
వాదుల పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.25/2021 ఇన్ ఓ.యస్.నెం. 65/ 2021

ఈ.సురేష్‌కుమార్. ...వాది/అర్జీదారు
-Vs-
యం.రామాంజనేయులు పోతివారసులు
యం.రంగమ్మ భర్త యం. రామాంజనేయులు,
ప్రస్తుత నివాసం బి.సి-4, బి.క్యాంపు, కర్నూలు
...ప్రతివాది/రెస్పాండెంటు

రెస్పాండెంటుకు (ప్రతివాది) ఆర్డర్ 38 రూలు 5 సి.పి.సి ప్రకారం నోటీసులు

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి 10-4-2018 వతేదిన ప్రతివాది భర్త అయిన యం.రామాంజనేయులు వాదిపేర వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు మొత్తము,వడ్డీ వగైరాలు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేస్తూ,సదరు దావాకు పూచిగా సదరు రామాంజనేయులు తాలుకు షెడ్యూలులో కనపరచిన ఆఫీసు నుండి ఎరన్డ్‌లీవ్ హోల్‌జప్తికోరి అర్జీదాఖలు చేసినాడు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 31-8-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందు మూలముగా తెలియజేడమైనది.

Schedule:- The E.L. Salary amount and service benefits of deceased who worked as Technical Officer/Employee in R&B Division, Kurnool, with I.D.No.0905901, which is lying in the hands of the Salary Distributing Officer.
Petition Schedule Person:
The Salary Distributing Officer/Executive Engineer Roads & Buildings Division, near Rajvihar, Kurnool City.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
యం.వెంకటేశ్వర్లు,
రెస్పాండెంటు/ వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.144/2018

శ్రీరాయలసీమ హై-స్ట్రేంత్ హైపో లిమిటెడ్
రెప్రజెంటెడ్ బై వై.శరత్‌బాబు తండ్రి వై.లక్ష్మయ్య. ...వాది
-ఎదురి-
శ్రీమతి గుండమ్మ వగైరా. ...ప్రతివాదులు

2వ ప్రతివాదికి దావా సమన్సు

యం. ఆదిలక్ష్మి తండ్రి లేటు పి.లింగన్న,
ఇంటి.నెం.3-77, గుడిపాడు గ్రామం,
గూడూరు మండలం, కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదుల పైన దావా షెడ్యూలు దాఖలా ఆస్తిని 15-4-2015 తేది అగ్రిమెంటు ప్రకారం రిజిష్టరు చేసి, స్వాధీనం చేయమని అట్లు రిజిష్టరు చేసి ఇవ్వని యెడల కోర్టువారు రిజిష్టరు చేసి ఇవ్వమని స్వాధీనం చేయమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 2వ ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 30-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

షెడ్యూలు:
కర్నూలు జిల్లా కర్నూలు సబ్-డి.లో చేరిన కర్నూలు మండలం రుద్రవరం గ్రామంలోని ఆస్తి వివరం సర్వే.నెం.465/ఎ1/ఎ, యక.1-27 సెంట్లు
తూర్పు : డి.స్వాములుభూమి
పడమర : బి.తాండ్రపాడు పొలిమేర.
ఉత్తరం : కె.రాముడు భూమి
దక్షిణం : హెచ్.పాపన్న భూమి

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 30-8-2023
యం.శ్రీనివాసన్,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.332/2023

సూర్యనారాయణ. ...వాది
- ఎదురి -
బి.వెంకటేశ్వర్లు డైడ్ రెప్రజెంటెడ్ బై యల్.ఆర్స్.
బి.లక్ష్మిజనక్. బి.లక్ష్మిజానకి వగైరా. ...ప్రతివాదులు

2వ ప్రతివాదికి దావా సమన్సు

బి.వాసంతి తండ్రి లేటు బి.వెంకటేశ్వర్లు
ఇంటి.నెం.87-1285/6/118, సోమిశెట్టినగర్,
కర్నూలు సిటి.

పై నెంబరు దావాలో వాది, తన ప్రాంసరు బాకీ రాబట్టుకొనుటకు ప్రతివాది నుండి దావా మొత్తము ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినారు. ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 29-8-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందు మూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 29-8-2023
టి. ఈశ్వర్‌బాబు,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.51/2022

కె.పామన్న మరియు ఇరువురు.
...పిటిషనర్లు(క్రేడిటార్స్)
-వర్సెస్-
1.పి.హరికృష్ణ
2.ఎం.మహేంద్రనాథ్. ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటుకు నోటీసు

1.పి.హరికృష్ణ అలియాస్ పాలకిట్టి పి.హరికృష్ణ తండ్రి పాలకిట్టి శివన్న,వయస్సు 39 సం.
ఇంటి.నెం.49-50ఎ-60,ఎం.ఎస్.నగర్,
నియర్ కాకతీయస్కూలు, కర్నూలు సిటి, కర్నూలు జిల్లా.

పై నెంబరులో ఐ.పిలో మిమ్మల్ని దివాళా దారుగా తీర్మానించుటకుగాను మరియు రెండవ ప్రతివాదికి వ్రాసి ఇచ్చిన విక్రయధస్తావేజు రద్దుచేయమని మీపై,పు అర్జీదారులు దివాలాదారు పిటిషన్ వేసి ఉన్నారు. 1వ ప్రతివాది/రెస్పాండెంటు అయిన మీరు 29-08-2023వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఎస్.మురళీకృష్ణారెడ్డి,
అర్జీదారు తరుపు అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.35/2023

కుమార మధు. ...అర్జీదారు
-వర్సెస్-
పెద్దబేనయ్య మరియు వగైరా. ...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా కర్నూలు మండలం, బి.తాండ్రపాడు ప్రజలకు తెలియజేయడమేమనగా పై నంబరు ఐ.పిలో అర్జీదారు అయిన కుమార మధు తండ్రి కె.నాగన్న ఇంటి.నె.6/96,పోలీసుకాలనీ బి.తాశ్రీడపాడు గ్రామం, కరస్నూలు మండలం,కర్నూలు జిల్లా అనునతడు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో దివాళా అర్జీ దాఖలు చేసినాడు. పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో ఐ.పి ఇందులో ఎవరికైన ఏమైన అక్షేపణలు వున్న యెడల 27-9-2023వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు అడ్వకేటు కాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపు కోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
యస్. అహ్మద్ బాష,
అర్జీదారు తరుపు అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 65/ 2021

ఈ.సురేష్‌కుమార్. ...వాది
-Vs-
యం.రామాంజనేయులు పోతివారసులు
యం.రంగమ్మ భర్త యం. రామాంజనేయులు,
ప్రస్తుత నివాసం బి.సి-4, బి.క్యాంపు, కర్నూలు
...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్సు

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి 10-4-2018 వతేదిన ప్రతివాది భర్త అయిన యం.రామాంజనేయులు వాదిపేర వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు మొత్తము,వడ్డీ వగైరాలు కలిపి దావా మొత్తము రూ. 1,66,933/-లు, ఇందుపైన ముందు వడ్డీ మరియు కోర్టు ఖర్చులు లేటు యం.రామాంజ నేయులు ప్రతివాది స్వాధీనములో ఉండే ఆస్తిపైన రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 31-8-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
యం.వెంకటేశ్వర్లు,
వాది పరం అడ్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.168/2020 ఇన్ ఓ.యస్.నెం.879/2020

కురువ పుల్లన్న వగైరా. ...వాదులు/అర్జీదారులు
-ఎదురి-
పి.జయమ్మ వగైరా. ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు

2వ ప్రతివాదికి (2వ రెస్పాండెంటుకు) నోటీసులు

2.బి.బాస్కర్‌రెడ్డి తండ్రి లేటు బి.చిన్నారెడ్డి,
ఇంటి.నెం.14-94, కొత్తపేట, కోడుమూరు గ్రామము,
కర్నూలు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదుల పైన ప్రతివాదులుగానీ,వారి తరుపున మనుషులుగానీ, ఏజెంట్లుగానీ ప్రవేశించకుండా వాది హక్కును భంగం కలిగించకుండా వాది అనుభవమునకు భద్రత కోరుతూ పర్మినెంటు ఇన్‌జంక్షన్ ఉత్తర్వు కోరి దావా దాఖలు చేస్తూ, ఇందులో టెంపరరీ ఇన్‌జంక్షన్ ఉత్తర్వు ఇప్పించమని, కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో 2వ రెస్పాండెంటు/2వ ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 28-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడ మైనది.

షెడ్యూలు:
1.కర్నూలు జిల్లా కోడుమూరు సబ్- రిజిస్ట్రేషన్ జిల్లా కోడుమూరు గ్రామం, సర్వే నెం.176.యక.00-02-40 సెంట్లు లేక 117-77 చ.గజాలు.
ప్లాటు నెం.21.
తూర్పు : ప్లాటు నెం.34,పడమర :రస్తా , ఉత్తరం :ప్లాటు నెం.22,దక్షిణం :ప్లాటు నెం.20.
2.సర్వే నెం.176, విస్తీర్ణం :యక.00-02-40 సెంట్లు లేక 117-77 చ.గజాలు.
ప్లాటు నెం.35.
తూర్పు : రస్తా,పడమర : ప్లాటు నెం.20,ఉత్తరం: ప్లాటు నెం.34,దక్షిణం: ప్లాటు నెం.36.
3.సర్వే నెం.176, విస్తీర్ణం: యక.00-04-90 సెంట్లు లేక 235-55 చ.గజాలు.
ప్లాటు నెం.315,316.
తూర్పు : రస్తా, పడమర: ప్లాటు నెం.327,328,ఉత్తరం :రస్తా, దక్షిణం: ప్లాటు నెం.314
4.సర్వే నెం.176, విస్తీర్ణం: యక.00-02-40 సెంట్లు లేక 117-77 చ.గజాలు.
ప్లాటు నెం.329.
తూర్పు : సొంత ప్లాటు. పడమర: రస్తా, ఉత్తరం : సొంత ప్లాటు, దక్షిణం: ప్లాటు నెం.330.
5.సర్వే నెం.176, విస్తీర్ణం: యక.00-02-40 సెంట్లు లేక 117-77 చ.గజాలు.
ప్లాటు నెం.330.
తూర్పు : సొంత ప్లాటు పడమర : రస్తా, ఉత్తరం : ప్లాటు నెం.329 రంగస్వామి ప్లాటు, దక్షిణం :సొంత ప్లాటు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
కె.విజయలక్ష్మీ,
సి.వి.రామ్ ప్రసాదు,
వాదుల పరం అడ్వకేట్లు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.879/2020

కురువ పుల్లన్న వగైరా. ...వాదులు
- ఎదురి -
పి.జయమ్మ వగైరా. ...ప్రతివాదులు

2వ ప్రతివాదికి దావా సమన్సు

2.బి.బాస్కర్‌రెడిడ తండ్రి లేటు బి.చిన్నారెడ్డి,
ఇంటి.నెం.14-94, కొత్తపేట, కోడుమూరు గ్రామము,
కర్నూలు జిల్లా,

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులు దావా షెడ్యూలు దాఖల ఆస్తిలో ప్రతివాదులుగానీ,వారి తరుపున మనుషులుగానీ, ఏజెంట్లుగానీ ప్రవేశించ కుండా పర్మినెంటు ఇన్‌జన్‌క్షన్ ఉత్తర్వు ఇప్పించమని, మరియు వాది యొక్క హక్కును భంగం కలిగించకుండా వాది అనుభవించుకు ఉత్తర్వు ఇప్పించమని మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినారు. ఇందులో 2వ ప్రతివాది అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 28-8-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు:
1.కర్నూలు జిల్లా కోడుమూరు సబ్- రిజిస్ట్రేషన్ జిల్లా కోడుమూరు గ్రామం,సర్వే నెం.176.యక.00-02-40 సెంట్లు లేక 117-77 చ.గజాలు.
ప్లాటు నెం.21.
తూర్పు : ప్లాటు నెం.34,పడమర :రస్తా , ఉత్తరం :ప్లాటు నెం.22,దక్షిణం :ప్లాటు నెం.20.
2.సర్వే నెం.176, విస్తీర్ణం :యక.00-02-40 సెంట్లు లేక 117-77 చ.గజాలు.
ప్లాటు నెం.35.
తూర్పు : రస్తా, పడమర:ప్లాటు నెం.20,ఉత్తరం :ప్లాటు నెం.34,దక్షిణం :ప్లాటు నెం.36.
3.సర్వే నెం.176, విస్తీర్ణం: యక.00-04-90 సెంట్లు లేక 235-55 చ.గజాలు.
ప్లాటు నెం.315,316.
తూర్పు : రస్తా, పడమర: ప్లాటు నెం.327,328,ఉత్తరం :రస్తా , దక్షిణం : ప్లాటు నెం.314
4.సర్వే నెం.176, విస్తీర్ణం: యక.00-02-40 సెంట్లు లేక 117-77 చ.గజాలు.
ప్లాటు నెం.329.
తూర్పు : సొంత ప్లాటు. పడమర :రస్తా, ఉత్తరం: సొంత ప్లాటు, దక్షిణం: ప్లాటు నెం.330.
5.సర్వే నెం.176, విస్తీర్ణం :యక.00-02-40 సెంట్లు లేక 117-77 చ.గజాలు.
ప్లాటు నెం.330.
తూర్పు : సొంత ప్లాటు పడమర : రస్తా, ఉత్తరం : ప్లాటు నెం.329 రంగస్వామి ప్లాటు, దక్షిణం :సొంత ప్లాటు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
కె.విజయలక్ష్మీ,
సి.వి.రామ్ ప్రసాదు,
వాదుల పరం అడ్వకేట్లు,
కర్నూలు.

2,3 రోజుల్లో.. కెసికి నీరు నిలుపుదల

- వరి సాగు వద్దంటున్న అధికారులు - ప్రాజెక్టులలో రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్న నీరు - ఆరు తడి పంటలు వేసుకోవాలని రైతులకు సూచన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రెండు, మూడు రోజులలో కేసి కెనాల్‌కు పారే నీళ్ల బంద్ చేయనున్నట్లు నీటిపారుదల అధికారులు వెల్లడించారు. పోతిరెడ్డి పాడులో నీరు తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఐఎబి సమావేశంలో ప్రజాప్రతినిధుల అభీష్టం మేరకు ప్రభుత్వం అను మతితో వారం రోజుల పాటు ఆయకట్టు రైతులకు నీరిచ్చిన అధికారులు కేసికి నీళ్ల బంద్ చేస్తున్నట్లు వస్తున్న వర్తలపై రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత పరిస్థితులను రైతులు అర్థం చేసుకుంటారని అధికారులు అంటున్నారు. పైన వరదలు ప్రభావం లేకపోవడం, వర్షాలు పడకపోవడం వలననే ఈ నిర్ణయం తీసుకోవలసిన పరిస్థితి వచ్చిందని అధికారులు అంటున్నారు. తుంగభద్ర, శ్రీశైలం, వెలుగోడు రిజర్వాయర్లలో రోజు రోజుకు నీటి మట్టం తగ్గుతుండటంతో ఈ పరిస్థితి వచ్చిందని, ఉన్న నీటిని ఆయకట్టుకు ఇస్తే రాబోయో కాలంలో తాగు నీటి సమస్యలు తలెత్తే పరిస్థితి వస్తుందని అధికారులు ఆందోళన చెందుతున్నారు.

వర్షాలు పడక పోవడం, ఎగువ రాష్ట్రాలలో కూడా ఆశించినంతగా వర్షాలు పడకపోవడం ప్లాడ్ లేకపోవడం వలన ఆల్మట్టి డ్యామ్ పూర్తి స్థాయిలో నీటిమట్టం లేకపోవడం, దిగువ ప్రాంతమైన తుంగభద్ర డ్యామ్‌లో కేవలం 83.4 టీఎంసీలు మాత్రమే నీరు ఉండటం డ్యామ్ నిండక పోవడం వలన శ్రీశైలంకు ఇన్ ఫ్లో తగ్గిపోయింది. శ్రీశైలంలో ఉన్న 101.6 టీఎంసీల నీటిని నంద్యాల జిల్లా రైతాంగం సాగు చేసుకున్న పంటలకు సాగునీరు అందించే ఒదుకు శ్రీశైలం నుండి 8 క్యూసెక్కుల నీటిని పోతిరెడ్డి పాడుకు వదిలిన విషయం తెలిసిందే. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి జిల్లాలోని కెసి కెనాల్‌కు వారబంధీ కింద అధికారులు నీటిని వదిలారు. అయితే పోతిరెడ్డి పాడులో నీటి నిల్వలు తగ్గటంతో రెండు, మూడు రోజుల్లో కేసి కెనాల్‌కు నీటిని బంద్ చేయనున్నట్లు నీటిపారుదల అధికారులు పేర్కొంటున్నారు.

కేసి కెనాల్‌కు నీరు నిలుపుదల చేస్తే స్టాండింగ్ పంటలకు కూడా కష్టమే. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో మినుము, మొక్క జొన్న, పత్తి, కంది వంటి పంటలకు నీటి తడి అవసరం ఉంది. వేసిన పంటలు ఎండిపోతు న్నాయి.

మెట్ట పొలాల్లో సాగు చేసుకున్న పంటకు నీటి తడుల కోసం రైతన్న ఎదురు చూస్తున్నాడు. ఆరు తడి పంటలు సాగు చేసుకోండని జిల్లా అధికార యంత్రాంగం చెప్పుతున్నా వర్షభావ పరిస్థితుల వలన రైతాంగం ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవడానికి బయపడుతున్నాడు. ఈ నెల చివరిలోగా వర్షాలు రాకపోతే కరువు ఛాయలు ఏర్పడే అవకాశాలు లేకపిలేదనే అభిప్రాయం రైతన్నలలో వ్యక్తం అవుతుంది.

అర్హులై లబ్ధి పొందని వారికి రూ.8.30 కోట్లు

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమపథకాలకు సంబంధించి డిసెంబరు 2022 నుంచి జూలై 2023 వరకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.8.30 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి లైవ్ ద్వారా జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీ డీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా కింద 32 స్వయం సహాయక సంఘాలకు చెందిన 313 మంది లబ్ధిదారులకు రూ.52.04 లక్షలు, జగనన్న వసతి దీవెన పథకం కింద 1,295 మంది లబ్ధిదారులకు రూ.1.17 కోట్లు, జగనన్న విద్యా దీవెన పథకం కింద 1,470 మంది లబ్ధిదారులకు రూ. 2.17 కోట్లు, అమ్మఒడి కార్యక్రమం కింద 629 మంది లబ్ధిదారులకు రూ.81.77 లక్షలు, జగనన్న చేదోడు కార్యక్రమం కింద 2,471 మంది లబ్ధిదారులకు రూ.2.47 కోట్లు, ఈ బీసీ నేస్తం కింద 337 మంది లబ్ధిదారులకు రూ.50.55 లక్షలు, వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద 15 మంది లబ్ధిదారులకు రూ.3.60 లక్షలు, వైయస్సార్ రైతు భరోసా కింద కింద 686 మంది లబ్ధిదారులకు 59.37 లక్షలు వెరసి మొత్తం రు. 7,216 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.8.30 కోట్లు జమ చేశామని వివరించారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తోన్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు చక్కగా సద్వినియో గం చేసుకోవాలన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా ఇచ్చి మరీ ఏడాదికి రెండు పర్యాయాలు ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, మైనారిటీ సంక్షేమ అభివద్ధి ప్రభుత్వ సలహాదారు, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్, హస్తకళల డైరెక్టర్ తదితరులు అర్హులైన లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.

భారత్ ఘనత చంద్రయాన్-3

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలో చంద్రయాన్ -3 విజయోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ ప్రైవేట్ పాఠశాలల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమిర్ బాష ఆధ్వర్యంలో పట్టణంలోని అరుణోదయ యు పి స్కూల్, విజ్ఞాన భారతి హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఇస్రో శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చంద్రయాన్ 3 శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేసి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచిన అబ్దుల్ కలాం విగ్రహం నుండి పాత బస్టాండ్ వరకు జాతీయ పతాకాలతో ర్యాలీగా ఇస్రోవేతలకు వందనాలు చేస్తూ ఆళ్లగడ్డ ప్రజలకు చంద్రయాన్-3 విజయోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్కూల్ కరెస్పాండెంట్ శివకుమార్ ఉపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్, వెంకటయ్య, రజియాబి, ఉష తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు :** పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో చంద్రయాన్ -3 విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లిటిల్ ఏంజెల్ పాఠశాల నుండి జిల్లా పరిషత్ హైస్కూల్ మీదుగా పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు విద్యార్థులు జయహొ భారత్ అంటూ నినాదాలు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు ఇస్రో శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం అపియ ప్రశాంత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పాములపాడు :** మండల కేంద్రమైన పాములపాడు లోని వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన చంద్రయాన్ 3 విజయోత్సవ ర్యాలీని ఏఎస్ఐ యేసయ్య జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూ భారతీయ శాస్త్రవేత్తలు సాధించిన ఘనత చంద్రయాన్ 3 విజయం అన్నారు. పాఠశాల అడ్మినిస్ట్రేటర్ దేవిక, ఉపాధ్యాయులు అన్వర్, షాషావలి, బాలకృ ష్ణమ్మ, జ్యోతి షాజహాన్ సిరివెన్నెల, స్రవంతి జయ లక్ష్మమ్మ, షాజహాన్, హేమావతి, తదితరులు పాల్గొన్నారు.

పాములపాడులో..

వెలుగోడులో..

శ్రీశైలంకు అంతర్జాతీయ గుర్తింపు హర్షణీయం

- దేవదాయ శాఖ మంత్రి కొట్ట సత్యనారాయణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రానికి ఏడు ఐఎస్ఓ సర్టిఫికెట్లు వచ్చాయని, అంతర్జాతీయ గుర్తింపు ఐఎస్ఓ ద్వారా రావడం సంతోషంగా ఉందని ఉప ముఖ్య మంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్ట సత్యనారాయణ అన్నారు. గురువారం మంత్రి కుటుంబ సమేతంగా స్వామి అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగ ణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మంత్రి మాట్లా డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలనలో సుభిక్షం గా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా ఉందని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండలేదని,ప్రాజెక్టులు నిండాలని రేపటి నుంచి ఏడు రోజులపాటు శ్రీశైలం ఆలయం లో వరుణ యాగాలు జపాలు నిర్వహిస్తున్నామని పేర్కొ న్నారు. శ్రీశైలం క్షేత్రంలో పెద్ద ఎత్తున జరుగనున్న అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చేనెలలో సిఎం శంకుస్థాపనలు చేయనున్నారని తెలిపారు. శ్రీశైలం క్షేత్రం పరిధిలో చిరుతపులులు ఎలుగుబ ంట్లు వన్యప్రాణులు రాకుండ చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశాం అన్నారు. అనంతరం మంత్రి దేవస్థానం కార్యనిర్వ హణాధి కారి లవన్నలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.

జెకెసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్నకు చెబుదాం - స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారం కోసం కలెక్టరేట్లో జేకెసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంబిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ కారిడార్ లో జేకెసి మానిటరింగ్ సెల్ అండ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు ప్రారంభించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ అన్ని శాఖల స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సంబంధించి మానిటరింగ్ చేసేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. స్పందన ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని 24 గంటల లోపల స్పందన పోర్టల్ లో పరిశీలించి నిర్ణీతకాల పరిమితిలోగా పరిష్కరించేందుకు వీలుగా సంబంధిత అధికారులతో మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన పనులు.. పురోగతి అంశాలు, జగనన్నకు చెబుదాం - స్పందన పరిష్కారాలపై ప్రజల సంతృప్తి, అసంతృప్తులు, జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల సర్వేలు తదితర అంశాలపై సమాచారాన్ని సేకరించినందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ దోహదపడుతుందన్నారు. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అడిషనల్ కోఆర్డినేటర్లు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది తదితరులు నిత్యం పర్యవేక్షిస్తుంటారని కలెక్టర్ వివరించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఓవరాల్ ఇన్చార్జిగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఎం సీఈఓ వ్యవహరిస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్, పక్కన జేసి రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి రమేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో కెసి కెనాల్ తెలుగు గంగా ప్రాజెక్టుల కింద సాగుచేసిన పంటలకు వారబంధి లేకుండా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. వారబంది ద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, రైతన్నలకు సమృద్ధిగా ఖరీఫ్ సీజన్ కు సాగునీరు అందించాలని ఆయన కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మతతత్వ రాజకీయాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని, మతతత్వ పార్టీని బలపరుస్తున్న తెలుగుదేశం, జనసేన, వైసిపి పార్టీలను ప్రజలు నిలదీయాలని పేర్కొన్నారు. వంటగ్యాస్ ధరలు ఆకాశం అందుతున్నాయని, నిత్యవసరకులు పేదవాడికి అందకుండా ఉన్నాయని, అధిక విద్యుత్ చార్జీలతో, డీజిల్, పెట్రోల్ ధరల పెంపుతో పేదవాడి ధరల బాంబు వేయడం జరిగిందన్నారు. పేద ప్రజలను దోచుకొని కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారని దయబెట్టారు. ఈనెల 29వ తేదీ నుండి అధిక ధరలు, నిరుద్యోగం, మతతత్వ రాజకీయాలపైన గ్రామ సచివాలయాల ఎదుట ధర్నా నిర్వహించి కరపత్రాలు పంపిణీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, సిపిఎం మండల సభ్యులు టి రామచంద్రుడు, డేవిడ్, రాజు, శ్రీనివాసులు, ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుకు జిల్లా ఎంపిక

- నీటి వసతి ఉన్నవాళ్లు మాత్రమే సాగు చేసుకోవాలి

- ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగరాజు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట సాగుకు ప్రభుత్వ నుండి అనుమతులు లభించాయని, నీటి వసతి ఉన్న ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని ఉద్యాన శాఖ జిల్లా అధికారి నాగరాజు పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఆయిల్ ఫామ్ పంట సాగుకు అనుకూలమైనదని జిల్లాలోని 28 మండలాల్లో ఈ సాగు చేసుకునేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు లభించాయన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఆల్ఫా టోటల్ విస్తరణ పథకం కింద ఫామ్ ఆయిల్ తోటలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం జిల్లాను ఎంపిక చేసిందన్నారు. 28 మండలాల్లో నాలుగు కంపెనీలకు త్రిబుల్ ఎఫ్ కంపెనీకి జూపాడుబంగ్లా, మహానంది, మిడుతూరు, నందికొట్కూరు, నంద్యాల, రుద్రవరం ఆరు మండలాలు, పతాంజలికి బండి ఆత్మకూరు, బేతంచెర్ల, గోస్పాడు, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, కొత్తపల్లి, పగిడ్యాల, పాములపాడు, సంజామల, వెలుగోడు పది మండలాలు, నో భారత్‌కు ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్, చాగలమర్రి, ప్యాపిలి ఐదు మండలాలు, తిరుమల ఆగ్రో ప్రోడక్ట్‌కు బనగానపల్లె, దొర్నిపాడు, గడివేముల, సిరివెళ్ల, ఉయ్యాలవాడ, పాణ్యం, అవుకు ఏడు మండలాలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కంపెనీలో రైతులను గుర్తించి వారికి ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తారన్నారు. ఆయిల్ ఫామ్ ఎకరాకు పదివేల నుండి 14 టన్నుల వరకు పంట ఉత్పత్తి ఉంటుందని ఈ పంటకు చీడపురుగుల బెడద రైతుకు తక్కువ పెట్టుబడి, ఎక్కువ ఆదాయం ఉంటుందన్నారు. ఉప ఉత్పత్తుల తయారీకి ఈ పంట అనుకూలంగా ఉండటంతోపాటు పంటలకు నిర్ధిష్టమైన ధర ఉంటుందన్నారు. మొక్కలకు స్వదేశీ రకాలకు హెక్టారుకు రూ.20 వేలు రాయితీ, విదేశీ రకాలకు రూ.29 వేలు రాయితీని ప్రభుత్వం ఇస్తుం దన్నారు. అలాగే హెక్టర్‌కు రూ.5,200 చొప్పున నాలుగు సంవత్సరాలకు రూ.21 వేల అంతర్ పంట సాగుకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఎకరాకు 50 నుండి 51 మొక్కలు నాటుకోవాలని ఆయన రైతులకు సూచించారు. నీటి వసతి ఉన్న రైతులు మాత్రమే ఈ పంటను సాగు చేసుకోవాలని, బంక, చౌడు, రాతి నేలలు ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలం కాదన్నారు. ఈ సాగు పట్ల ఆసక్తి కలిగిన రైతులు జిల్లా లోని జిల్లా ఉద్యాన శాఖా అధికారినిగాని, లేక మండల ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉద్యాన అధికారి 799508 6794 నంబర్‌ను సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకోవచన్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - పగిడ్యాల

అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే వేతనాల కన్నా అదనంగా వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పగిడ్యాల లో ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ గడపగడప కార్యక్రమంలో ఉండగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడారు. 2021లో తెలంగాణ రాష్ట్రం అంగన్వాడీలకు వేతనాలు పెంచిందని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని వేతనాలు పెంచకపోగా అందరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్న అంగన్వాడీలకు మాత్రం సంక్షేమ పథకాలు ఇవ్వకపోవడం విచారకరమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాని చెప్పిన ఇంతవరకు అమలు కాలేదని అని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక యాప్‌లతో అంగన్వాడీలకు పని భారం పెరిగిందే కానీ వేతనాలు మాత్రం పెరగలేదన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తూ అనేక రకాల వేధింపులకు గురి చేయడం సరికాదని మండిపడ్డారు. రిటైర్మెంట్ బెనిఫిట్‌లో రూ. 5 లక్షలు ఇచ్చి వేతనాల్లో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. హెల్పర్లకు ప్రమోషన్ 50 సంవత్సరాల వయపరిమితి పెంచాలని ప్రమోషన్లు రాజకీయ జోక్యాన్ని అరికట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో విద్యను బలోపేతనం చేయాలని పిల్లలకు అమ్మబడి యూనిఫామ్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలు సర్వీసులో ఉండి మరణిస్తే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో ప్రజల వారీగా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబు, అంగన్వాడి కార్యకర్తలు సునీత, లక్ష్మీదేవి, ప్రభావతి, పద్మావతి, శ్రీలక్ష్మి, అమ్మినబి, మల్లేశ్వరమ్మ , హైమావతి, భూషమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆర్థర్ వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

సమస్యలను పరిష్కరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని మున్సిపాలిటీ అధికారులను ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి ఆదేశించారు. గురువారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు తెలిపిన పలు సమస్యలు, పూర్తి చేయవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సచివాలయం సిబ్బంది, కౌన్సిలర్లు, వైసిపి నాయకులతో మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ ఆళ్ళగడ్డ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు తెలిపిన పలు సమస్యలు డ్రైన్లు, రోడ్లు, విద్యుత్ లైన్లు..పలు అంశాలపై అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఏడవ సచివాలయ పరిధిలోని ఓం శాంతి పక్క వీధి, పాత మస్జీద్ నుండి ఉర్దూ స్కూల్ వరకు సిసి రోడ్ జిజిఎంపి నిధుల ద్వారా చేపట్టాలని కోరారు. పట్టణంలోని ఈద్గా నందు సిసి రోడ్ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో ముస్లిం సోదరుల వివాహ కార్యక్రమాలు నిర్వహించుకొనేదానికి ఇదివరకు ఉన్న షాదీఖాన అధ్వాన్నంగా ఉండడం వలన పేద ముస్లింలు వివాహాలు చేసుకునేదానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో దాని అభివృద్ధి త్వరితగతిన చేయాలని ఎమ్మెల్యే, ఛైర్మన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆళ్ళగడ్డ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తడి,పొడి చెత్త సేకరణ కొరకు నూతన వాహనాలను ఎమ్మెల్యే గంగుల నాని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రామలింగారెడ్డి, విజయ పాల డైరీ ఛైర్మన్ జగన్మోహన్ రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు, ఎఇ సురేంద్రనాథ్ రెడ్డి, మున్సిపాలిటీ ఇంచార్జ్ సుధాకర్ రెడ్డి, మాదం చెన్నయ్య, కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

సమయపాలన పాటించాలి : ఎంఇఓ

ప్రజాశక్తి - చాగలమర్రి

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈఓ అనురాధ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముత్యాలపాడు తండాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిర్ణీత సమయాలలో పాఠశాలకు చేరుకోవాలన్నారు . విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులను సూచించారు. అలాగే విద్యార్థుల వర్క్ బుక్కులను వారిలోని నైపుణ్యాలను పరిశీలించారు అనంతరంపాఠశాలలో చేపడుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం హుస్సేన్ పీరా, తదితరులు పాల్గొన్నారు.

విఒఎల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

వివోఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నంద్యాల జిల్లా పిడి కార్యాలయం ముందు సెప్టెంబర్ 5న ధర్నాను జయప్రదం చేయాలని వివోఏల జిల్లా కార్యదర్శి తిరుపతయ్య కోరారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక నందికొట్కూరు పట్టణంలోని సిఐటియు కార్యాలయం నందు బాల వెంకట్ అధ్యక్షతన వివోఏల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలపరిమితి రద్దు, లోకస్ యాప్ చేయడానికి వీఓఏలకు 5 జి మొబైల్ ఇవ్వాలి, సిబిఓ హెచ్ఆర్ పాలసీ ఇవ్వాలి, ఉద్యోగ భద్రత, రాజకీయ వేధింపులు ఆపాలి, రూ. 10 లక్షల ఇన్సూరెన్స్, గౌరవేతనం ఎమ్మెస్ అకౌంటుకు వేయడం ఆపాలి, వయసు చదువు జెండర్ పేరుతో వివోఎలా తొలగింపులు ఆపాలి, వేతనాలపై సీసీ, ఏపీఎం ల సంతకాలు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బాల వెంకట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు సోమన్న, సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ, వివోఏల అధ్యక్ష, కార్యదర్శులు రమణ, మహేశ్వర మ్మ, పాణ్యం భాస్కర్, శంకరయ్య, చిన్న పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్చార్జి సిడిపిఓ సూర్యకుమారి

బాల్య వివాహాలను అడ్డుకోవాలి : సిడిపిఒ

ప్రజాశక్తి - ఆత్మకూర్

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని అడ్డుకోవాలని ఐసిడిఎస్ ఇన్చార్జి సిడిపిఓ సూర్యకుమారి, ఎంఈఓ జానకిరామ్, మున్సి పల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు ఆత్మకూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత పురుషులకు 21 సంవత్సరం నిండిన తర్వాత వివాహాలు చేయాలని ఎందుకు విరుద్ధంగా పెళ్లిళ్లు చేసినట్లయితే బాలికలు శారీరకంగా మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి, దేవ జయమ్మ, కోమలి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మణికంఠ నాయుడు మరికొందరికి ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన హైదరాబాద్‌కు చెందిన ఉపేంద్ర, గౌతమ్‌లపై కేసు నమోదు చేసినట్లు నందివర్గం ఎస్సై రామాంజనేయ రెడ్డి గురువారం తెలిపారు. మండలం లోని రామతీర్థం గ్రామానికి చెందిన ఎం రాముడు కుమారుడు మణికంఠ నాయుడు 2021 సంవత్సరం నవంబర్ నెల 20వ తేదీన సికింద్రాబాద్ లో టిసి పరీక్ష వ్రాసి బయటికి రాగా అక్కడ ఉపేంద్ర, గౌతం అను ఇద్దరు వ్యక్తులు పరిచయం చేసుకొని 10 లక్షల రూపాయలు ఇస్తే ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి అడ్వాన్సుగా రూ.5,41,486 తీసుకొని నీకు ఉద్యోగం వచ్చిందని చెప్పి ఉత్తరువు కాపీ ఇచ్చి మరొక రూ.2,55,000 ఫోన్ పే ద్వారా వేయించుకున్నారని తెలిపారు. ఎటువంటి ఉద్యోగం రాక వారిని అడిగిన స్పందించడం లేదని వీరికే కాకుండ అదే గ్రామానికి చెందిన మరి కొంతమందితో డబ్బులు తీసుకుని ఉద్యోగం రాకుండా మోసం చేసినారని అందరి దగ్గర మొత్తం కలిపి 14 లక్షల 81 వేల 486 రూపాయలు వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పిం చకుండా మోసం చేసినారని రామతీర్థం గ్రా మానికి చెందిన ఎం. రాముడు ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌కు చెందిన ఉపేంద్ర, గౌతమ్‌లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

30లోగా ఉత్తమ ఉపాధ్యాయులకు దరఖాస్తు చేసుకోండి : డిఇఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సెప్టెంబర్ 5 వ తేదిన ఉపాధ్యాయ దినోత్సవం (గురుపూజోత్సవం) సందర్భంగా జిల్లా స్థాయి అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించుటకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు-2023 ఎంపిక కొరకు 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి, సర్వీస్ నందు ఉన్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మునిసిపల్, ఏ.పి రెసిడెన్షియల్, ఏ.పి సోషల్ వెల్ఫేర్, ఏ.పి ట్రైబల్ వెల్ఫేర్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ఈనెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె. సుధాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు మీద ఎటువంటి నేరారోపణలు అభియోగాలు లేనటువంటి వారు మాత్రమే అవార్డులకు అర్హులని ప్రతిపాదనతో పాటుగా అభ్యర్థి పై ఎటువంటి సివిల్, క్రిమినల్ కేసులు లేవని ధృవీకరణ పత్రములను తనిఖీ అధికారులు తప్పని సరిగా జతచేయవలెనన్నారు. పనిచేయు ఉపాధ్యాయులు నిర్ణీత నమూ నాలో దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశా ఖాధికారి ఉప విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో సాయంత్రం 5 గంటల లోగా పంపవలసిందిగా ఆయన తెలిపారు.

ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-డోన్

అన్న దానం చేస్తున్న ఇన్నర్ వీల్‌క్లబ్ మాజీ అధ్యక్షులు అనురాధాదేవి, దంపతులు

ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ మాజీ సెక్రటరీ జి.శేఖర్ యాదవ్, మాజీ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.అనురాధాదేవి దంపతుల చిన్న కుమారుడు జి.లక్ష్మేంద్ర(ఇంద్ర) జన్మదినం సందర్భంగా డోన్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.షాలిని ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు కె.షాలిని ప్రకాష్ మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఎంతో మంది ఆకలిని తీర్చిన రోటరీక్లబ్ మాజీ సెక్రటరీ జి.శేఖర్ యాదవ్, మాజీ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.అనురాధాదేవి దంపతుల చిన్న కుమారుడు జి.లక్ష్మేంద్ర(ఇంద్ర)కు కతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు జి.ధరణి, జి.లక్ష్మీదేవి, ఇన్నర్ వీల్‌క్లబ్ జిల్లా ఛైర్మన్ సుమిత్రరాజేష్, ఫౌండర్ రాజా సుజాత, మద్రిసరళాదేవి, బి.సరోజమ్మ, అనంతలక్ష్మి, మద్దమ్మ, విజయలక్ష్మి, శకుంతలమ్మ, మంజుల, ఎస్ పి.ఎం.గరీబ్ సాహెబ్, పి.పద్మ,దస్తగిరి, సువర్ణ,వేణు, నజీర్, జయరాముడు, తిమ్మారెడ్డి, కళ్యాణ్, లక్ష్మి, సునీల్, పోస్టల్ ఏజెంట్లు వెంకటేశ్వర్లు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామం మూడవ వార్డు పరిధిలోని శారదానగరం కాలనీలో ఎమ్మెల్యే గంగుల కార్యక్రమం చేపట్టారు. ఆయన గ్రామంలోకి చేరుకోగానే గ్రామ నాయకులు బద్రి సుధాకర్ రెడ్డి, బద్రి భాస్కర్ రెడ్డి తదితరులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి (వాసు)తో కలిసి ఇంటింటికి తిరిగి వారికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి అందిన సమస్యలను త్వరగా పూర్తి చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

టీచర్ తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

పగిడ్యాల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సచివాలయాలు వ్యవస్థ వాలంటీర్లు రెండు కళ్ళని, సీఎంకు మంచి పేరు వచ్చే విధంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పనిచేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. గురువారం పగిడ్యాల గ్రామంలో సచివాలయం 1 పరిధిలో రెండవ రోజు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ బియ్యం సక్రమంగా ఇవ్వడం లేదని ఇష్టాను సారంగా ఇస్తున్నారని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో అన్ని చోట్ల సక్రమంగా రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని ఇక్కడ మాత్రమే ఎందుకు బియ్యం సరఫరా చేయడం లేదని అధికంగా ఫిర్యాదులు వచ్చాయని రెవెన్యూ సిబ్బందిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న టీచర్లు అందరికీ జాతీయ గీతం తప్పనిసరిగా రావాలని అది ప్రతిరోజు పిల్లలకు నేర్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూపర్వైజర్ శేషమ్మకు ఆదేశించారు. కేసి కెనాల్‌కు మీరు ఎన్ని రోజులు వస్తుంది పంట పొలాలకు నీరు సక్రమంగా అందక పంటలు ఎండిపోతు న్నాయని కెవిపిఎస్ మహిళా నాయకురాలు గంధం హుస్సేనామ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నీళ్ల ఎన్నాళ్ళుంటే అన్నాల వరకు వస్తాయని నీళ్లున్నప్పుడు ఎవరు ఏం చేయగలరని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఇన్చార్జి తహశీల్దార్ ప్రకాష్ బాబు, ఎన్ని ఓ సుభాన్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శివకుమార్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సగినేల రమణ, వైసిపి నాయకులు చిట్టి రెడ్డి, రాజు, భూషి గౌడు, తెలుగు వెంకటేశ్వర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు నందమూరి నగర్‌లో 140వ రోజు వార్డ్ ఇంచార్జి టీవీ రమణ, వార్డు కౌన్సిలర్ సావిత్రిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి నగర్‌లో డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యను తెలిపారని వాటిని త్వరలోనే పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మబ్బున్నిసా, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి : ఎంపిపి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రజా ప్రతినిధులు సభ దష్టికి తెచ్చిన గ్రామాల్లోని సమస్యలను అధికారులు సత్వర పరిష్కారం చేయాలని శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో గురువారం ఎంపీడీఓ కేవీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగినది. అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి వివరాలను వివరించారు. ఈ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సర్పంచులు సాగునీటి విషయంపై గళం విప్పారు. ఈ సందర్భంగా ఎంపీపీ వసీం సమాధానం చెబుతూ ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ఆరుతడి పంటలకు నీరు వదులుతున్నారని రైతులు, ప్రజాప్రతినిధులు ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. శిరివెళ్ల మండల వ్యాప్తంగా విద్యుత్ కోతలు అధికమయ్యాయని వేలాపాల లేకుండా విద్యుత్తు అంతరాయం ఏర్పడడంతో విద్యుత్ వినియోగదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని సమావేశం దష్టికి తీసుకురావడంతో ఎంపీపీ వెంటనే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారిని వివరణ కోరి విద్యుత్తు అంతరాయం సంబంధించి ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులు అభివృద్ధికి సహకరించాలి

- జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

అధికారుల నిర్లక్ష్యం విడి ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడండి జిల్లా పరిషత్ ఛైర్మన్ పాపిరెడ్డి అన్నారు. గురువారం కొలిమిగుండ్లలోనిఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ సమావేశం మండల అధ్యక్షురాలు కారెపాకుల నాగవేణి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్, ఎంపీడీవో జీవీ ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ మహమ్మద్ రఫీ పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పులి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీలు అవసరం గ్రామాలలో జరిగే సమీక్షలకు ఎంపీటీసీలు అవసరం లేదా మా గౌరవం మాకు దక్కేలా అధికారుల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీలకు గౌరవం ఇవ్వని అధికారులకు ఫోటోలు కాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకొనేలా అధికారులు చొరవ చూపాలని ఎంపీడీవోకు తెలిపారు. అనంతర అబ్దుల్లాపురం సర్పంచ్ సిసి రోడ్డు వేస్తే బిల్లు ఇప్పించాలని కోరారు. సర్పంచులు మొలక రాజారెడ్డి మహేశ్వర్ రెడ్డి, గురివిరెడ్డి ఎంపీటీసీలు వెంకటరమణ, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చెంచు గూడెల్లో మౌలిక వసతులపై సమీక్ష

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నంద్యాల నందు శ్రీశైలం ఐటిడిఎ పరిధిలో నంద్యాల జిల్లాల్లోని చెంచు గిరిజన గూడెంలలో చెంచు గిరిజ నుల మౌలిక వసతుల సర్వేపై జిల్లాలలోని 14 మండలాల ఎంపిడిఒలు, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్అసిస్టెంట్‌లతో సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పిఒ బి.రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా చెంచు గిరిజన గూడెంలలో మౌలిక వసతులపై ఒక రోజు శిక్షణ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే త్వరిత గతంగా ఆగస్టు నెల చివరి నాటికీ పూర్తి చేయాలని వారికి సూచించారు. ఎ.సురేష్ కుమార్ సహాయ ప్రాజెక్ట్ అధికారి(జనరల్), కెజి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న అధికారులు

ప్రభుత్వ పథకాలకు ఈ క్రాప్ తప్పనిసరి : డిఎఒ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల రూరల్: ఈ క్రాప్ పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

కౌలు రైతులు ప్రభుత్వం అందించే పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఈ -క్రాప్ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిమోహన్ రావు పేర్కొన్నారు. గురువారం నంద్యాల మండలము లోని కానాల గ్రామము నందు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు ఈ పంట సాంకేతిక సహాయకులు అయూబ్ బాష, మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావులతో కలసి పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయఅధికారి రైతులతో మాట్లాడుతూ ఈ పంటలో ప్రతి రైతు తమ పంటలను నమోదు చేసుకోవాలని, వాస్తవ కౌలుదారుల పేరు మీద, వాస్తవ నీటి వనరులు ఆధారంపై మాత్రమే పంట నమోదు చేయాలని ఆదేశించారు. వరి వేసే రైతులు కాలువలకు నీరు వచ్చే సమయాన్ని బట్టి వేసుకోవాలని, లేకపోతే ప్రత్యామ్నాయ పంటలుగా జొన్న, మినుము వేసుకోవచ్చు అని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి మని మోహన్ రెడ్డి, విఎఎ పుష్ప లత, గ్రామ రైతులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** ప్రతి రైతు తాము వేసిన పంటలను ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కైప,చిన్నరాజు పాలెం పసుపల గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు పర్యటించి ఈ పంట నమోదును పరిశీలించారు. కైప, పసుపల గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రైతులకు అవసరమైన మేర ఫర్టిలైజర్స్ అందుబా టులో ఉంచాలని అన్ని రకాల సేవలను అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు తాము వేసిన ప్రతి పంటను ఈక్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల కొరత లేదని, అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం వ్యవసాయ అధికారి ఆయూబ్‌భాష మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, కైప ,పసుపుల గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. **పాములపాడు :** రైతులు తమ పంటను రైతు భరోసా కేంద్రంలో ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని బి ఆంజనేయ అన్నారు. పాములపాడు మండలంలోని మిట్ట కందాల, కంబాలపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఏడిఏ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన ఈ పంట నమోదు కార్యక్రమంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని గ్రామ వ్యవసాయ సహాయకులు, బహుళార్ధక వ్యవసాయ విస్తరణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ వ్యవసాయ సహాయకులు షబ్బీర్ బాష, ముని షేర్ చాంద్ బాషా పాల్గొన్నారు.

. పాములపాడు :రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ

డాక్యుమెంట్ రైటర్ షాపు ప్రారంభం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని అల్లూరు రోడ్డు బి.ఎస్.ఎన్.ఎల్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన బిస్మిల్లా డాక్యుమెంట్ రైటర్ షాప్ ప్రారంభోత్సవానికి మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్ , వైస్సార్సీపీ పట్టణ మైనార్టీ నాయకులు ముజీబ్, వైస్సార్సీపీ సోషల్ మీడియా కో-కన్వీనర్ పసుల శ్రీనివాసులు నాయుడు, పట్టణ వైసిపి యువత అబ్బాస్, ఆఫ్రిద్, అబ్దుల్లా,అయూబ్ తదిరులు పాల్గొన్నారు.

మంత్రి బుగ్గనను కలిసిన తహశీల్దార్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండలానికి చెందిన తహశీల్దార్ ధోని ఆల్ ఫ్రెండ్, మండలంలోని గోరుమాని పల్లె సర్పంచ్ బోయ రామాంజనేయులు, వైసిపి యువనాయకులు బివి జగన్ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోనే మంత్రి క్యాంప్ కార్యాలయంలో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని కలిసి ఆయనను సన్మానించారు. వీఆర్వో సత్య నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోనిలోని అవుకు పోయే రహదారిలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను టిప్పర్ ఢీకొనడంతో షేక్ అమీర్ బాష (38) అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం అవుకు రహదారిలో జరిగిన ఈ ఘటనలో కోవెలకుంట్లకు చెందిన షేక్ అమీర్ బాష అక్కడికక్కడే మృతి చెందగా ట్రాక్టర్ డ్రైవర్ ఖాదర్ వలికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై వీరాంజనేయులు తెలిపారు. ఖాదర్ వలిని చికిత్స నిమిత్తం బనగానపల్లె వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం జిల్లా వైద్యశాలకు సిఫారసు చేశారు. ఖాదర్ బాష మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గంగులను సన్మానించిన నాగముని

ప్రజాశక్తి - రుద్రవరం

మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డిని రుద్రవరం మండలం హరీనగరం వైసీపీ నాయకుడు సవరం నాగ ముని ఘనంగా సన్మానించారు. గురువారం ఆయన ఆళ్లగడ్డలోని గంగుల నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దాయన మీద ఉన్న అభిమానంతో రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారుగా ఎంపిక చేసినందుకు ఖీతజ్ఞతలు తెలియజేశారు. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి : సిపిఎం

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో ఉన్న గంగి రేగు వాగు చెరువు నుండి ఆయిల్ ఇంజన్లు ట్రాక్టర్ ఇంజన్ల ద్వారా అక్రమంగా నీటిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని చెరువు కింద సాగుతున్న పంటలను కాపాడాలని సిపిఎం మండల నాయకులు ఎన్ స్వాములు, సంజీవ రాయుడు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో రైతులు తహశీల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరాజు పల్లి గ్రామంలో గంగి రేగు దాసర్లకుంట వాగులపై 15 సంవత్సరాల క్రితం చెరువు నిర్మించడం జరిగిందని, సంబంధిత అధికారులు నిర్లక్ష్య కారణంగా చెరువు కింద ఉన్న రైతులకు సకాలంలో సాగునీరు అందక రైతులు ఇక్కట్లకు గురవుతూ పంటలను ఎండ కొట్టుకుంటున్న పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రతి సంవత్సరం అధికారులు సకాలంలో చెరువు నీరు అందించక పోవడంతో రైతన్నల మధ్య తగాదాలు నెలకొని పలుమార్లు పోలీస్ స్టేషన్లో ఆశ్రయించిన దాఖలు ఉన్నాయన్నారు. ఈ చెరువును ఇరిగేషన్ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు అన్నారు. చెరువు నీటిని యధేచ్చగా జలచౌర్యానికి పాల్పడుతూ అక్రమంగా నీటిని తరలిస్తున్న అధికారులు స్పందించడం లేదు అన్ని మండి పడ్డారు. చెరుకువచ్చే దాసర్లకుంట వాగును ఆక్రమించి వాగు ద్వారా వస్తున్న నీటిని పక్కకు మళ్లించడం మూలంగా ఒక గంగి రేగు వాగు నీళ్లు మాత్రమే చెరువుకు వస్తున్నాయి. ఈ కొద్దిపాటి నీళ్లను కూడా 12 ఆయిల్ ఇంజన్లు ఒక ట్రాక్టర్ ఇంజన్ ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతే చెరువు కింద సాగు అవుతున్న పంటల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి చెరువు ఆక్రమణలను తొలగించాలని అక్రమంగా నీటిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొని చెరువు కింద సాగుతున్న పంటలు కాపాడాలని డిమాండ్ చేశారు. రైతులు ఏసన్న, రమణ, బాలస్వామి, రాముడు, నాగేంద్రం, తిరుపాలు, నక్క గోపాలు, రవి పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సి పి ఎం నాయకులు

డోన్‌లో చంద్రయాన్ -3 సక్సెస్ సంబరాలు

ప్రజాశక్తి-డోన్

యావత్ భారత దేశం గర్వించదగిన రోజు ఈనెల 23న తేది అని డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డోన్ పాత బస్టాండ్ సమీపంలోని జన్మభూమి కట్టవద్ద జరిగిన ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 విజయోత్సవ సభకు అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డోన్ పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. చంద్ర యాన్-3 పేరు మీద తయారు చేసిన కేక్‌ను కట్ చేసి, ఆ తర్వాత మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా చేస్తున్న కృషి వలన ఇస్రో శాస్త్రవేత్తల బృందం ఎన్నో అడ్డంకులను అధిగమించి నేడు చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం ఎంతో ఆనందించతగ్గ విషయం అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి, మీరు కూడా శాస్త్రవేత్తలుగా రాణించాలన్నారు. ఈ విజయానికి కారణమైన ఇస్రో చైర్మన్ సోమనాథ్ భారతి, శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలిపారు. ఇంకా మరెన్నో ప్రయోగాలు విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, వెంకటరమణ, లక్ష్మయ్య, రవిశేఖర్, సుబ్బారెడ్డి, అల్లిపీరా, భూకాంతరెడ్డి, మద్దిలేటి, రమేష్, సుభాన్, రఘునాథ్, శ్రీనివాసులు, లక్ష్మీకాంత్‌రెడ్డి, సురేష్, బాబు, లక్ష్మీప్రభావతి, అనంత శ్రీనివాసులు, మహేష్,అల్లిపీరా పాల్గొన్నారు. **నంద్యాల లీగల్ :** చంద్రయన్ విజయం సాధించిన సందర్భంగా నంద్యాల న్యాయవాదులు సంబరాలు చేసుకున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు విజయ శేఖర్ రెడ్డి తెలిపారు. చంద్రయాన్ర్తీ విజయం సాధించినందుకు ఇస్రో శాస్త్రవేత్తలకు నంద్యాల న్యాయవాదులందరూ అభినందనలు తెలిపారు. సీనియర్ న్యాయవాదులు శివ శంకర్ రెడ్డి, న్యాయవాదుల సంఘం వైస్ ప్రెసిడెంట్ రఘు ప్రకాష్, జాయింట్ సెక్రెటరీ యాగంటి పల్లె మధు యాదవ్, న్యాయవాదులు షాజహాన్ ఓబుల్ రెడ్డి అశోక్ రెడ్డి పోగుల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష తల్లి పాలవంటిది

ప్రజాశక్తి - బేతంచెర్ల

మాతృభాషా తెలుగు బాష తల్లిపాల వంటిదని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గంగుల నాగరాజు అన్నారు. గురువారం మాతృ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృ భాష వారోత్సవాలను ఏపీ మోడల్ స్కూల్ లో ప్రారంభించారు. మాతభాష ప్రాధాన్యత గురించి, వ్యక్తి సమాజాభివృద్ధికి మాతృభాష ఎలా దోహదకారో చర్చించారు. అనంతరం మాతృభాష మాధుర్యం మాటలకందనిదని తెలుగు అధ్యాపకుడు రామాంజనేయులు కొనియా డారు. మాతభాషను బోధించే అవకాశం రావడం అదృష్టమని శివప్రసాద్ పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డా. గంగుల నాగరాజు మాట్లాడుతూ కవిగా పుట్టడం పూర్వజన్మ సుకృతం అని, కవులు సమాజ మనుగడకు దిక్సూచి లాంటి వాళ్ళని పేర్కొన్నారు.

నూతన నిర్మాణాలు చేపట్టరాదు : తహశీల్దార్

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

సుండి పెంటను గ్రామపంచాయతీగా క్రమబద్ధీకరణ సమయంలో ఎలాంటి నూతన నిర్మాణాలు చేపట్టరాదని శ్రీశైలం మండల తహశీల్దార్ బి.రాజేంద్ర సింగ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండల తాసిల్దార్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే పూర్తి అయ్యే వరకు ఎలాంటి నూతన నిర్మాణాలు చేపట్టరాదని వివరించారు. గృహాలలో చిన్నచిన్న మరమ్మ తులకు మాత్రం దరఖాస్తు చేసుకుంటే తమ సిబ్బంది వచ్చి పరిశీలించిన తర్వాతనే మరమ్మతుల పనులకు మాత్రమే అనుమతి ఇస్తామన్నారు. గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు .

తెలుగు అధ్యాపకులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న వి సుజాతను గురువారం నాడు కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చంద్రిక పరిణయయసమగ్ర కావ్య శీన అనే అంశంపై ఆమె పరిశోధన నిర్వహించడం జరిగిందని ఈ పరిశోధన అనంతరం పిహెచ్డి పట్టా పొందడం జరిగిందని వారన్నారు. వేమ సుజాత మాట్లాడుతూ తను ఇంటర్మీడియట్ ఇదే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి గ్రూపులో విద్యను అభ్యసించారని ఎస్ఎన్ఆర్ డిగ్రీ కళాజాల పీజీ చేశానని ఈ క్రమంలోనే కుందమాల నాటిక శిల్పం అనే గ్రంథంపై పరిశోధన చేసి ఎంపీఎల్ తీసుకోవడం జరిగిందన్నారు. ఆత్మకూరు కళాశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న క్రమంలోని పీహెచ్డీ తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు, రిటైర్డ్ పిడి శివలక్ష్మి రెడ్డి, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సూచనలను రైతులు పాటించాలి : ఎఒ

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

వ్యవసాయ శాఖ సూచనలను సలహాలను రైతన్నలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. గురువారం ఈర్నంపాడు గ్రామంలో పొలంబడి నిర్వహించారు. రసం పీల్చే పురుగుల కోసం వేపకాశాన్ని పిచికారి చేయాలని తెలిపారు. సాంప్రదాయ ఎరువలను వాడడం పైన రైతులు దృష్టి సారించాలని ఆమె కోరారు.

'అమరాన్ బ్యాటరీస్‌తో మన్నిక'

ప్రజాశక్తి - చాగలమర్రి

మాట్లాడుతున్న అమరాన్ బ్యాటరీస్ ప్రతినిధి మోహన్

మన్నికకు ప్రతిరూపం అమరాన్ బ్యాటరీస్ అని సేల్స్ మేనేజర్ మోహన్ తెలిపారు. గురువారం స్థానిక నవోదయ పెట్రోల్ పంప్ సమీపంలోని ఇమామ్ మెకానిక్ షెడ్ ఆవరణంలో అమెరాన్ డీలర్ జాకీర్ హు స్సేన్ ఆధ్వర్యంలో మండలంలోని టూ వీలర్, ఫోర్ వీలర్ మెకానిక్, ఎలక్ట్రీషియన్లు,లారీ ఓనర్స్ లతోఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాటరీల వారంటీ గ్యారెంటీ మన్నికపై తదితర అం శాలపై అవగాహన కల్పించారు. అమరాన్ బ్యాటరీలపై పలు అంశాలను ఆయన వివరించారు. అమరాన్ బ్యాటరీస్ సేల్స్ మేనేజర్ వన్నూరు బాష, సేల్స్ ఎగ్జిక్యూటివ్ యశ్వంత్ డిస్ట్రిబ్యూటర్లు కృష్ణ, రాజశేఖర్ అమరాన్ బ్యాటరీస్ డీలర్ ఆకుల ఇర్షాద్ లారీ ఓనర్స్ సయ్యద్ మొహిద్దీన్, షాబులు మొహిద్దీన్, ఇజాజ్, టూవీలర్, ఫోర్ వీలర్ మెకానిక్ ఇమామ్, మహబూబ్ బాషా, హుస్సేన్, మోమిన్, అల్లా ప్రకాష్, భాష, నాగూర్, షరీఫ్, సద్దాం, మాబు హుస్సేన్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి : విఆర్‌పిఎస్

ప్రజాశక్తి - బేతంచెర్ల

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బేతంచెర్ల పట్టణంలోని స్థానిక కార్యాలయం నందు డోన్ నియోజకవర్గ వాల్మీకుల సాధికార కన్వీనర్ టైలర్ రాముడు అధ్యక్షతన వాల్మీకుల పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నంద్యాల జిల్లా వాల్మీకుల అధ్యక్షుడు బోయ రామకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి గోవింద నాయుడు మాట్లాడారు. వాల్మీకి బోయలను ఎస్టీల జాబితాలో చేర్చడం ఒక తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. బేతంచెర్ల మండల కన్వీనర్ ఉన్నం, ఎల్ల నాగయ్య , డోన్ మండల టిడిపి అధ్యక్షులు సలింద్ర శ్రీనివాసులు, మిద్దె పల్లె గోవిందు, గుడిసె మద్దిలేటి, మండల ఉపాధ్యక్షుడు బుక్కాపురం లక్ష్మన్న, ముద్దవరం స్వాములు, బాలరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

26 నుండి రాజకీయాలపై అవగాహన : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఈ నెల 26,27, తేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరుగు సిపిఎం పార్టీ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయా లని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, పాములపాడు మండల కార్యదర్శి డి సామన్న, సీనియర్ నాయకులు ఎం రజాక్‌లు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ఈనెల 26, 27 తేదీలలో సిపిఎం డివిజన్ సాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త సానుభూతిపరులు తప్పక పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మా బాష, ఏ సురేంద్ర, డి.రామ్ నాయక్ షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

వేలం ప్రకటన

మహారాజశ్రీ ఆళ్ళగడ్డ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు

E.P.NO.45/2022 IN O.S.No.27/2019

షేక్ షరీఫ్. ...D.Hr.

V/s

మత్తుసా గారి ఇబ్రహీం, సుమారు 54 సంవత్సరములు, తండ్రి అబ్దుల్ రసూల్ వురఫ్ భాషుబాయ్, ముస్లీం, వ్యాపారం, ఇంటి.నెం. 15-121, దేగలపేట, శిరివెళ్ళ గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.

...1వ J.Drs.

సదరు అమలు అర్జిలో డి. హెచ్.ఆర్ కు రావలసిన అమలు అర్జీ మొత్తం రూపాయలు రాబట్టుకొనుటకు గాను క్రింద కనపరచిన 1వ జె.డి.ఆర్. తాలుకు స్థిరాస్తిని కోర్టువారు 13-10-2023 తేదిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య కాలమున బహిరంగ వేలము వేయబడును. కొనదలచిన సవాలుదారులు సవాలులో హాజరై సవాలు పాడుకోవచ్చును.

షెడ్యూలు

నంద్యాల జిల్లా, శిరివెళ్ళ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, శిరివెళ్ళ గ్రామంలోని 1వ జె.డి.ఆర్. తాలుకు ఖాళీ స్థలమునకు చెక్కుబంది.

సర్వే.నెం.	యం.శెం.	చ.గజాలు
414/1బి	0.0436	211.024

తూర్పు : రోడ్డు,
పడమర : రోడ్డు
ఉత్తరం : మదార్‌సా ఖాళీ స్థలం
దక్షిణం : అబ్దుల్ సలాం. యం.
మార్కెట్ విలువ : రు.2,00,000/-
అమ్మిన విలువ : రు.5,00,000/-
యస్. ఆర్.ఓ. విలువ : రు.1,69,600/-
NB-EC లో కనపరచిన 3వ తగాదా ఆస్థికి సంబంధించినది.

శ్రీ.వి.రామచంద్రారావు గారు,
డి.హెచ్.ఆర్. అడ్వకేటు,
నంద్యాల.